RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 335 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

బుధవారం 26, ఏప్రిల్ 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## ఒకేరోజు నాలుగు పరీక్షలు

**తేదీలను మార్చేలా చూడాలన్న యువత**

**ప్రభుత్వానికి లేఖ రాస్తా: బంది సంజయ్**



**కరీంనగర్,ఏప్రిల్25,(ప్రజా మంటలు) :** ఈ నెల 30న ఒకేరోజు నాలుగు వేర్వేరు పరీక్షలు ఉన్నాయని, వీటి తేదీలను మార్చాలని నిరుద్యోగ యువత కోరింది. ఈ మేరకు కరీంనగర్‌లో ఉన్న బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్‌ను

మిగతా... 2లో



### బంగారు తెలంగాణ

# కేసీఆర్‌తోనే సాధ్యం...

- కేసీఆర్ కాలిగోటికి కూడా సరిపోయే నేత లేడు
- తెలంగాణలో ప్రతి గ్రామం ఆదర్శంగా మారింది.
- 30 శాతం జాతీయ అవార్డులు తెలంగాణకే
- కెసిఆర్ పాలనతోనే ఇది సాధ్యమయ్యింది
- సిరిసిల్ల ప్లీనరీ సమావేశంలో మంత్రి కెటిఆర్

**సిరిసిల్ల,ఏప్రిల్25,(ప్రజా మంటలు):** కేసీఆర్ కాలిగోటికి కూడా సరిపోయే నాయకుడు ప్రతిపక్షాల్లో లేరని మంత్రి కేటీఆర్ అన్నారు. ఒకరు మెదడు లేని బంటి. ఇంకొకరు పార్టీలు మారే చంటి.. వాళ్లా ప్రతిపక్షమని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో ప్రతి గ్రామం ఆదర్శంగా మారిందని చెప్పారు. దేశ జనాభాలో 3 శాతం ఉన్న తెలంగాణకు 30 శాతం జాతీయ అవార్డులు వచ్చాయని వెల్లడించారు. ఇదంతా సీఎం కేసీఆర్ ప్రారంభించిన పల్లె ప్రగతితోనే సాధ్యమైందన్నారు. సిరిసిల్లలో జరిగిన బీఆర్ఎస్ నియోజకవర్గ ప్రతినిధుల సభలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. 60 లక్షల మంది గులాబీ దండుకు పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. 22 ఏండ్ల క్రితం హైదరాబాద్ జలదృశ్యంలో టీఆర్ఎస్‌గా పార్టీ ఆవిర్భవించిందని చెప్పారు. దేశమంతా తెలంగాణ తరహా అభివృద్ధి కోసమే బీఆర్ఎస్ రూపాంతరం చెందిందని, మారింది టీఆర్ఎస్ పేరు మాత్రమేనని.. జెండా, గుర్తు, డీఎన్ఏ మారలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తేనే యువతకు భవిష్యత్తు ఉంటుందని కేసీఆర్ నమ్మారని తెలిపారు. అర్ధబలం, అంగబలం లేకున్నా తెలంగాణ కోసం బయలుదేరారని తెలిపారు. అంతకు ముందు నేతలు తెలంగాణ ఉద్యమం పేరుతో మోసం చేశారనే అభి ప్రాయం ప్రజల్లో ఉండేదని చెప్పారు. అయితే ఉద్యమం నుంచి

మిగతా... 2లో

## కేరళలో వందేభారత్ రైలు

- జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని

**తిరువనంతపురం,ఏప్రిల్25,(ప్రజా మంటలు) :** కేరళకు కూడా వందే భారత్ భాగ్యం దక్కింది. కేరళలో తొలి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. రైలులోని ఓ కోచ్ లో పాఠశాల విద్యార్థులతో ప్రధాని మోడీ సంభాషించారు. ఈ వందే భారత్ రైలు తిరువనంతపురం నుంచి కాసరగోడ్ వరకు ప్రయాణించనుంది. ఈ రైలు కొల్లాం, కొట్టాయం, ఎర్నాకులం, త్రిసూర్, పాలక్కాడ్, పతనంతిట్ట, మలప్పురం, కోజికోడ్, కన్నూర్, కాసరగోడ్ 11 జిల్లాలను కవర్ చేస్తుంది. ఈ



కార్యక్రమంలో కేరళ సీఎం పినరయ్ విజయన్, రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ పాల్గొన్నారు. అంతకుముందు రోడ్ షో నిర్వహించిన ప్రధాని మోడీ కేరళ అభివృద్ధి చెందితే భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ అనేది దేశీయంగా తయారు చేయబడిన సెమీ-హై-స్పీడ్ రైలు. ఈ రైలు అత్యాధునికమైన ప్రయాణీకుల సౌకర్యాలను అందిస్తోంది. ప్రయాణీకులకు వేగవంత మైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది.మోడీ కేరళ పర్యటనలో అసక్తికర సంఘటన చోటుచేసుకుంది. ప్రధాని మోడీపై ఎప్పుడూ విమర్శలు చేసే కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ స్వయంగా ఎయిర్‌పోర్టుకు వచ్చి ప్రధాని మోడీకి స్వాగతం పలికారు.



### కెసిఆర్‌కు అవకాశమిస్తే

## అవినీతి తెరతీసారు

- కాంగ్రెస్ గెలుపుతోనే సుపరిపాలన సాధ్యం
- మీడియాతో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**హనుమకొండ,ఏప్రిల్25,(ప్రజా మంటలు) :** కొత్త రాష్ట్రమని రెండోసారి కేసీఆర్‌కు అవకాశం ఇస్తే, ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేశారని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క విమర్శించారు. నిధులు నియామకాలు లేకుండా దోపిడీ చేశారని భట్టి విక్రమార్క దుయ్యబట్టారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని బీజేపీ చెప్పిందని.. 9 ఏళ్ళలో 18 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయో బండి సంజయ్ సమాధానం చెప్పాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలన్నారు. ప్రభుత్వాలు చెప్పిన మాటలు చేతల్లో లేవని భట్టి విక్రమార్క అన్నారు. లౌకిక వాదానికి భిన్నంగా కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలకు భారత రాజ్యాంగం ప్రకారం కాంగ్రెస్ రిజర్వేషన్లు కల్పించిందని, ఇప్పుడు వాళ్లు రిజర్వేషన్లు కల్పించేది ఏమిటని మండిపడ్డారు. మంగళవారం హనుమకొండలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ - బీజేపీ మధ్య

మిగతా... 2లో

### గవర్నర్ తెలంగాణ అభివృద్ధిని

# అడ్డుకోవద్దు..!

- గవర్నర్ వ్యవస్థ రాష్ట్రాలపై కేంద్ర పెత్తనం
- యూనివర్సిటీలు రాకుండా తొక్కిపెట్టిన గవర్నర్
- కెసిఆర్ వల్లనే తెలంగాణ అభివృద్ధి పథం
- దేశానికి అన్నం పెడుతున్న తెలంగాణ రాష్ట్రం
- సిద్దిపేట జిల్లాలో ఆత్మీయ సమ్మేళనాల్లో హరీష రావు

**సిద్దిపేట,ఏప్రిల్25,(ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వం గవర్నర్ వ్యవస్థను అడ్డుపెట్టు కొని రాష్ట్రానికి రావల్సిన యూనివర్సిటీలను రాకుండా తొక్కి పెడుతుందని మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. యూనివర్సిటీ వస్తే ఎంతోమంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో నిర్వహించిన గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధుల సభలో మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. అడవుల పరిశోధనపై యూనివర్సిటీని తీసుకువస్తే అభినందించి ఆమోదముద్ర వేయాల్సింది పోయి అడ్డుపడతారా?, ఏడు నెలలుగా తొక్కి పెట్టి పొద్దున సుప్రీంకోర్టులో కేసు వస్తే రాత్రికి ఫైలు తిప్పి పంపడమేమిటి అని ఆయన ప్రశ్నించారు. ఇది రాష్ట్ర, గజ్వేల్ అభివృద్ధికి మోకాలు అడ్డం పెట్టడం కాదా అన్నారు.

మిగతా... 2లో



## షరతులతో షర్మిలకు బెయిల్

- విదేశాలకు వెళ్లాలంటే కోర్టు అనుమతి

**హైదరాబాద్,ఏప్రిల్25,(ప్రజా మంటలు) :** వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు బెయిల్ మంజూరు అయింది. షరతులతో కూడిన బెయిల్‌ను నాంపల్లి కోర్టు మంజూరు చేసింది. రూ. 30 వేలతో పాటుగా ఇద్దరు పూచీకత్తుతో బెయిల్ ఇచ్చింది. పోలీసులపై దాడి కేసులో సోమవారం షర్మిలను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అనంతరం చంచల్ గూడ జైలుకు తరలించారు. నాంపల్లి



కోర్టులో షర్మిలను హాజరుపరచగా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. అయితే దీనిపై షర్మిల బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా విచారణ చేపట్టిన కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అంతేకాకుండా కొన్ని షరతులను కూడా విధించింది.

మిగతా... 2లో



### ఆర్థిక అసమానతల తొలగింపునకే

## దళితబంధు

- తండాలను పంచాయితీలుగా మార్చిన ఘనత
- సూర్యాపేట ప్లీనరీ సమావేశంలో మంత్రి జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట,ఏప్రిల్25,(ప్రజా మంటలు):** దళితుల్లో ఆర్థిక అసమానతలు తొలగించేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రారంభించారని మంత్రి జగదీశ్ రెడ్డి చెప్పారు. గిరిజన తాండలను గ్రామ పంచాయతీలుగా రూపొందించడం ద్వారా గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేశారని కొనియాడారు. హుస్సేన్‌సాగర్ ఒడ్డున రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని నెలకొల్పడం జాతి గర్వించదగ్గ అంశమని మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన సచివాలయానికి బాబాసాహెబ్ పేరుపెట్టడం చరిత్రాత్మకమని అభివర్ణించారు. సూర్యపేటలో ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి ప్లీనరీ సమావేశాలను మంత్రి జగదీశ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థలో ఆర్థికంగా బలపడటం

మిగతా... 2లో

### సూరత్ కోర్టు తీర్పుపై

## హైకోర్టుకు రాహుల్

**అహ్మదాబాద్,ఏప్రిల్25,(ప్రజా మంటలు) :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గుజరాత్ హైకోర్టును ఆశ్రయించారు. మోదీ ఇంటిపేరుకు సంబంధించిన పరువు నష్టం కేసులో సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే విధించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నెల 20న సూరత్ సెషన్స్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై బుధవారం విచారణ జరిగే అవకాశం ఉంది. 2019లో కర్ణాటకలో




జరిగిన ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ 'దొంగలందరికీ మోదీ ఇంటిపేరే ఎందుకు ఉంది' అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దానిపై

మిగతా... 2లో

## తెలంగాణలో స్కూళ్లకు వేసవి సెలవులు ప్రారంభం

**హైదరాబాద్,ఏప్రిల్25,(ప్రజా మంటలు):** తెలంగాణలో పాఠశాలలకు వేసవి సెలవులు మొదలయ్యాయి. జూన్ 12న స్కూల్స్ తిరిగి ప్రారంభం కానున్నాయని తెలిపింది. ఒకటి నుండి 9 వ తరగతి విద్యార్థులకు సెలవులు ఉంటాయి. 10వ తరగతి విద్యార్థులకు రివిజన్ తరగతులు ప్రారంభం అవుతాయి. ప్రతి రోజు ఒక టీచర్ స్కూల్ కు హాజరై పదో తరగతి విద్యార్థులకు రివిజన్ క్లాసులు నిర్వహిస్తారు. విద్యాశాఖ జూన్ 1వ తేదిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. ఈ క్రమంలో ఉపాధ్యాయులు విధులకు హాజరుకావాలని ఆదేశించింది. వేసవి సెలవుల్లో మన ఊరు మన బడి మన బస్తీ పనులు పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. స్కూల్స్ రీ ఓపెన్ నాటికి విద్యార్థులకు పుస్తకాలు.. యూనిఫారాలు అందించేలా విద్యాశాఖ చర్యలు తీసుకుంటోంది.




## ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు

**రెండో ఛార్జ్ షీట్ దాఖలు చేసిన సిబిఐ**

**న్యూఢిల్లీ,ఏప్రిల్25,(ప్రజా మంటలు) :** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సీబీఐ మరో ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. తాజాగా చేసిన ఛార్జ్ షీట్‌లో మనీష్ సిసోడియా, అరుణ్ రామచంద్ర పిళ్ళై,

మిగతా... 2లో

## ప్రజానాడి




## జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం

**(ఐడిలఓసిల)లో మయూరం ప్రత్యక్షం**

**జగిత్యాల ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** పచ్చని చెట్లతో ఆహ్లాదాన్ని పంచుతూ... ఎకో ఫ్రెండ్లీ గా తీర్చిదిద్దిన జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సందర్శకులనే కాక పక్షులను ఆకర్షిస్తుంది. సముదాయంలో పని చేసే ఉద్యోగులకు, వివిధ పనుల కోసం ఐడిఓసి కి వచ్చే సందర్శకులకూ పక్షుల కిలకిల రావాలతో స్వాగతం పలుకుతుంటాయి.



ఈ మధ్యే జగిత్యాల (ఐడిరఓసిరీ)కి గోల్డెన్ గార్డెన్ అవార్డ్. ఇదిలా ఉండగా ఈ మధ్యనే ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని పబ్లిక్ గార్డెన్ లో ఈ నెల 15 న నిర్వహించిన 7వ గార్డెన్ ఫెస్టివల్ - 2022లో జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడిఖఓసిద) గోల్డెన్ గార్డెన్ అవార్డ్ చేజిక్కించుకోవడం విశేషం. జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడిఓస్సి) లో పచ్చదనం పెంపొందించేందుకు అధికారుల తీసుకుంటున్న ప్రత్యేక చొరవ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### అసలు సమస్య

# సీనియర్లలో అనైక్యతే...

- కాంగ్రెస్‌ను కట్టి పడేస్తున్న గ్రూపులు
- ప్రజాదరణ ఉన్నా కొట్టుకు చావడం వారి నైజం

**హైదరాబాద్,ఏప్రిల్25,(ప్రజా మంటలు) :** దేశాన్ని దశాబ్దాల పాటు ఏకచత్రాధి పత్యంగా ఏలిన కాంగ్రెస్ ఉనికి ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. జాతీయ స్థాయితో పాటు తెలంగాణలోనూ గడ్డు పరిస్థితులను ఎదుర్కొం టున్నది. దీనికి ప్రధాన కారణం గ్రూపు రాజకీయాలు. నాయకులు తమకు తాము అధినేతలుగా భావిస్తూ.. వర్గ రాజకీయాలను పెంచుకుంటూ పోతున్నారు. ఆంధ్రలో పార్టీని త్యాగం చేసి మరీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో నాయకుల



వైఫల్యం వలన అధికారంలోకి రావాల్సింది పోయి అంతరించే దశకు చేరుకుంది. తెలంగాణ కాంగ్రెస్‌లో ఇప్పుడిప్పుడే అంతా ఒక్కతాటిపైకి వచ్చి నడుస్తున్నారనుకునే లోగా.. పార్టీలో మళ్లీ చిచ్చు మొదలయ్యింది. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా సీనియర్లు జట్టుకట్టి పాతవిధానంలోనే నడుస్తున్నారు. లోపల విభేదాలు ఉన్నా గతేడాది రాహుల్ సభ కోసం అంతా కలసికట్టుగా ముందుకు సాగారు. వరంగల్ సభను విజయవంతం చేసారు. ఈ క్రమంలో పూర్వ వైభవం కోసం శ్రేణులకు

మిగతా... 2లో

# సూరత్ కోర్టు తీర్పుపై హైకోర్టుకు రాహుల్

**మొదటిపేజీ తరువాయి..**
బీజేపీ మాజీ మంత్రి, ఎమ్మెల్యే పూర్ణేష్ మోదీ సూరత్ కోర్టులో పరువునష్టం కేసు దాఖలు చేశారు. దీనిపై పలుమార్లు విచారణ జరిపిన కోర్టు.. మార్చి 23న చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు రాహుల్ గాంధీని దోషిగా తేలుస్తూ రెండేళ్ల జైలు శిక్ష విధించింది. శిక్షను తాత్కాలింగా నిలిపివేస్తూ నేరారోపణకు వ్యతిరేకంగా నెల రోజుల్లోగా అప్పీల్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. అయితే, కోర్టు శిక్ష నేపథ్యంలో రాహుల్ గాంధీపై లోక్‌సభ సెక్రటేరియట్ అనర్హత వేటు వేసింది. ఆ తర్వాత సెషన్ కోర్టును ఆశ్రయించగా.. పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ క్రమంలోనే ఆయన గుజరాత్ హైకోర్టును ఆశ్రయించారు.

# ఒకేరోజు నాలుగు పరీక్షలు

**మొదటిపేజీ తరువాయి..**
నిరుద్యోగులు కలిశారు. ఏప్రిల్ 30న ఒకే రోజు నాలుగు ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహిస్తు న్నారని.. వేరు వేరు తేదీల్లో ఈ పరీక్షలను జరిగేలా చూడాలని వినతీ పత్రం అందజేశారు. కానిస్టేబుల్, కమ్యూనికేషన్ కానిస్టేబుల్, అసిస్టెంట్ ఇంజనీరింగ్(ఏఈ), జూనియర్ లైన్ మెన్ (జెఎల్ఎం) పరీక్షలు ఒకేరోజు ప్రభుత్వం నిర్వహిస్తోందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పరీక్షలు రాయడానికి తగిన విద్యార్హతలున్న తమకు ఒకే రోజు నాలుగు పరీక్షలు పెడితే.. నష్టం జరుగుతుందని నిరుద్యోగులు బండి సంజయ్ కు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి.. తమ భవిష్యత్తును కాపాడాలని బండి సంజయ్‌ను నిరుద్యోగులు కోరారు. నిరుద్యోగుల వినతిపై బండి సంజయ్ సానుకూలంగా స్పందించారు. నిరుద్యోగులకు నిరంతరం అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వెంటనే ప్రభుత్వానికి లేఖ రాస్తానని చెప్పారు. అర్హతలకు తగిన విధంగా అన్ని పరీక్షలు రాసే వెసులుబాటు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని మాటిచ్చారు.

# షరతులతో షర్మిలకు బెయిల్

**మొదటిపేజీ తరువాయి..**
వీదేశాలకు వెళ్లాలంటే కోర్టు పర్మిషన్ తప్పనిసరి చేసింది. సాయంత్రం షర్మిల జైలు నుంచి విడుదలయ్యే అవకాశం ఉంది.. సోమవారం పోలీసులపై దాడి చేసిన కేసులో షర్మిలను అరెస్ట్ చేశారు. ఎస్సై రవీంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు మొత్తం 4 సెక్షన్లు 332, 353, 509, 427 కింద కేసు నమోదు చేశారు. ఆ తర్వాత ఆమెను 14 రోజుల రిమాండ్ నిమిత్తం చంచల్ గూడా జైలుకు తరలించారు. షర్మిల సిట్ ఆఫీస్ కు వెళ్లబోతుందన్న సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆమెను ముందస్తు అరెస్ట్ చేయడానికి వెళ్లారు. ఈ క్రమంలో ఆమెను అరెస్ట్ చేస్తుండగా మహిళా కానిస్టేబుల్‌ను షర్మిల తోసేశారు. ఎస్సై పట్ల దురుసుగా ప్రవర్తించారు. మరో కానిస్టేబుల్ కాలుపై నుంచి షర్మిల కారు పోనీయడంతో గాయాలయ్యాయి. పోలీసులపై దాడి చేసినందుకు గానూ షర్మిలను అరెస్ట్ చేస్తున్నట్టు జూబ్లీహిల్స్ పోలీసులు అధికారికంగా ప్రకటించారు. అయితే హైకోర్టు నిబంధనలను పోలీసులు పట్టించుకోవట్లేదని షర్మిల లాయర్ వాదించారు. పోలీసు విధులకు షర్మిల ఆటంకం కలిగించారని పోలీస్ తరపు లాయర్ వాదించారు. షర్మిలపై పలు పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయని, షర్మిలకు బెయిల్ ఇస్తే దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉందని కోర్టుకు విన్నవించారు. ఈ కేసులో ఇంకా సాక్షులను ప్రశ్నించాల్సి ఉందని పోలీసులు నాంపల్లి కోర్టుకు వెల్లడించారు. ఇరు పక్షాల వాదనలు విన్న నాంపల్లి కోర్టు షర్మిలకు బెయిల్ ఇచ్చేందుకే మొగ్గు చూపడం గమనార్హం.

# బంగారు తెలంగాణ కేసీఆర్‌తోనే సాధ్యం...

**మొదటిపేజీ తరువాయి..**
తప్పుకుంటే రాళ్లతో కొట్టి చంపాలని చెప్పిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అని వెల్లడించారు. 2013లో ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్తున్నా.. తెలం గాణలోనే అడుగుపెడతానని కేసీఆర్ చెప్పారని, అన్నట్టుగానే తెలంగాణ సాధించి తిరిగి వచ్చారని వెల్లడించారు. లక్ష్యాన్ని సాధించిన కేసీఆర్ జన్మదన్యమైందని అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కొనియాడారని గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడిన ఎనిమిదేండ్లలోనే ఎట్లున్న తెలంగాణ ఎంత అభివృద్ధి చెందిందో మన




కండ్లముందే ఉందన్నారు. తెలంగాణలో ప్రతి గ్రామం ఆదర్శంగా మారిందని చెప్పారు. దేశ జనాభాలో 3 శాతం ఉన్న తెలంగాణకు 30 శాతం జాతీయ అవార్డులు వచ్చాయని వెల్లడించారు. ఇదంతా సీఎం కేసీఆర్ ప్రారంభించిన ప్లలె ప్రగతితోనే సాధ్యమైందన్నారు. జిల్లాలోని గంభీరావుపేటకు జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీ అవార్డు వచ్చిందని చెప్పారు. గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌ను వేదికపైకి పిలిచి అభినందించారు. ఇది గోల్‌మాల్ గుజరాత్ కాదు.. గోల్డెన్ తెలంగాణ అని చెప్పారు.దేశమంతా తెలంగాణ తరహా అభివృద్ధి కోసమే బీఆర్ఎస్‌గా రూపాంతరం చెందామని వెల్లడించారు. మహారాష్ట్రలో సీఎం కేసీఆర్ మూడు సభలు పెడితే లక్షల మంది వచ్చారని తెలిపారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అంటూ నినదించారని చెప్పారు. రాష్ట్రంలో గత తొమ్మిదేండ్లలో వ్యవసాయానికి రూ.4.5 లక్షల కోట్లు ఖర్చుపెట్టామన్నారు. రైతులకు ఇంత పెద్దమొత్తంలో ఖర్చుచేసిన ప్రభుత్వం ఏదీ లేదని స్పష్టం చేశారు. ఇవాళ ఊరూరా కార్యకర్తలు గులాబీ జెండాలు ఎగరేస్తుంటే గుండె ఉప్పొంగి పోతున్నదని సంతోషం వ్యక్తంచేశారు. 2018లో ప్రతి కార్యకర్త తానే అభ్యర్థినన్నట్టు పనిచేశారని, సిరిసిల్లలో తనను 89 వేల మెజార్టీతో గెలిపించారని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లో ఆదమరిస్తే పచ్చని పందిరిలో పాము జొర్రిందని బీజేపీని ఉద్దేశించి అన్నారు. సిరిసిల్లలో రూ.400 కోట్లతో అపారెల్ పార్కును నిర్మిస్తున్నామన్నారు. ఈ పార్కులో వర్కర్ టూ ఓనర్ పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. సిరిసిల్లలో డబుల్ బెడ్ రూం ఇండ్లు, డిగ్రీ కాలేజీ, మెడికల్ కాలేజీ, అద్భుతంగా రహదారులు, బైపాస్ రోడ్డు ఏర్పాటు చేసుకున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు.

# గవర్నర్ తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవద్దు..!

**మొదటిపేజీ తరువాయి..**
గవర్నర్ తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ డైరెక్షన్ వదిలి రాష్ట్రానికి మేలు చేసే చట్టాలను ఆమోద ముద్ర వేయాలని ఈ ప్లీనరీ వేదికగా కోరుతున్నా మన్నారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రాల మధ్య పోటీ తత్వం ఉండాలని సూచించారు. బాగా పనిచేసే రాష్ట్రాలను ప్రోత్సహించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంత ఎదిగితే తెలంగాణ ప్రజలకు అంత లాభమని మంత్రి హరీశ్ రావు




అన్నారు. గుజరాత్ నేతలకు తెలంగాణ ప్రజలపై ప్రేమ ఎందుకుం టుందని చెప్పారు. హిస్టరీలు క్రియేట్ చేయడం కేసీఆర్‌కు కొత్తకాదని వెల్లడించారు. తెలంగాణ కోసం డిప్యూటీ స్పీకర్ పదవి, కేంద్రమంత్రి పదవులను తృణప్రాయంగా వదిలేశారని వెల్లడించారు. బీఆర్ఎస్ ఏర్పాటు మరో చరిత్ర కాబోతున్నదని తెలిపారు. సిద్దిపేటలోని రంగనాయకసాగర్ వద్ద బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి ప్లినరీలో మంత్రి హరీశ్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో వివిధ అభివృద్ధి అంశాలు, కేంద్రం వివక్షపై 12 తీర్మానాలు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. నేడు మనమంతా గులాబీ నీడలో చల్లగా ఉన్నామంటే దానికి కారణం సీఎం కేసీఆర్ పడిన శ్రమన్నారు. తెలంగాణలో ఆకుపచ్చ చరిత్ర రాశారని, దీనికి ప్రదానం కాళేశ్వరమని చెప్పారు. ఉద్యమ జ్వాల కేసీఆర్ నేడు అభివృద్ధి జ్వాలగా మారరని తెలిపారు. దేశంలో అత్యధికంగా వరి సాగవుతున్నది తెలంగాణలోనేనని మంత్రి హరీశ్ రావు అన్నారు. రాష్ట్రంలో యాసంగిలోనే 57 లక్షల ఎకరాల్లో వరి పండుతున్నదని చెప్పారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకం అందని ఇల్లు లేదని వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో కనీసం మూగ జీవాలకు కూడా గ్రాసం లేని దుస్థితి ఉండేదని.. నేడు ఐదారు రాష్ట్రాలకు తిండిపెట్టే ధాన్యం తెలంగాణ రైతులు పండిస్తున్నారన్నారని చెప్పారు. మన రైతు బంధును కాపీ కొట్టి పీఎం కిసాన్ నిధి పేరుతో కేంద్రం అమలు చేస్తున్నదని, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలను వేర్వేరు పేర్లతో అమలు చేస్తున్నదని తెలిపారు.
కేంద్రంలోని బీజేపీ నేతలు రాష్ట్ర ప్రగతిని ఢిల్లీలో మెచ్చుకుంటారని, ఇక్కడికి వచ్చిమాత్రం తిడతారని విమర్శించారు. మోదీ తప్పులను ఎత్తి చూపితే తిడతారా అని ప్రశ్నించారు. అడిగితే ఈడీలు, ఐటీలు, సీబీఐ లను ఉసిగొల్పుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశంలో ఎక్కడికిపోయినా అబ్ కి బార్ కిసాన్ సర్కార్ అని కేసీఆర్‌కు జేజేలు పలుకుతున్నారని చెప్పారు. కేసీఆర్ ద్వారా తెలంగాణ ఖ్యాతి, గౌరవం పెరుగుతున్నదని వెల్లడించారు. కేసీఆర్‌కు తెలంగాణ మీద ఉండే ప్రేమ.. మోదీకి ఉంటుందా, రాహుల్ గాంధీకి ఉంటుందా అని అన్నారు. సీఎం కేసీఆర్‌ను తిడితే సూర్యుడిపై ఉమ్మి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని ట్రిక్కులు చేసినా రాష్ట్రంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని నమ్మకం వ్యక్తంచేశారు. సీఎం కేసీఆర్ అనే ఒక అద్భుత దీపం అట్టడుగున ఉన్న తెలంగాణను అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిపాడని చెప్పారు. నిజాలను కచ్చితంగా మాట్లాడాలని, ప్రచారం చేయాలని లేదంటే అబద్దాలు రాజ్యమేలుతాయని అంబేద్కర్ చెప్పారని గుర్తుచేశారు. ఒకప్పుడు ఎన్నికల నినాదాలు నేడు కళ్ల ముందు నిజాలుగా మారాయన్నారు. అయ్యా మోదీ.. మన్ కీ బాత్ కాదు.. మా కిసాన్ బాత్ వినండని ప్రధాని మోదీకి సూచించారు. సమాధులు తవ్వాలని ఒకరు, భవనాలు కూలగొడతానని ఇంకొకరు అంటారని, కూలగొట్టే వాళ్లు కావాలా లేదా ప్రగతి పునాదులు వేసేవారు కావాలో తేల్చుకోవాలని ప్రజలను మంత్రి హరీశ్ రావు కోరారు.

# అసలు సమస్య సీనియర్లలో అనైక్యతే...

**మొదటిపేజీ తరువాయి..**
పార్టీ దిశానిర్దేశం చేసింది. పిసిసి చీఫ్‌గా రేవంత్ నియమితులు అయ్యాక పార్టీకి మళ్లీ కొంత ఊపిరి వచ్చినట్లుగా అంతా భ్రమించారు. అయితే కాంగ్రెస్‌లో ఉన్న గ్రూపు రాజకీయాలు ఆ పార్టీని నాశనం చేస్తున్నదని చెప్పాలి. పార్టీలో నాయకుల మధ్య ఆధిపత్య పోరు.. సీనియర్.. జూనియర్ రాజకీయం కారణంగా ఆ పార్టీ ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోలేక పోతున్నది. ముందు ఇంటిని సర్దుకోలేని పార్టీ రాష్ట్రంలో ఏమీ రాణిస్తుందనే అభిప్రాయం అందరిలో వ్యక్తం అవుతోంది. కాంగ్రెస్ పార్టీ స్థానాన్ని ప్రస్తుతం బీజేపీ భర్తీ చేస్తున్నది. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెప్పుకోదగ్గ స్థాయిలో స్థానాలు పొందింది. ప్రధాన ప్రతిపక్ష పార్టీ హోదాను దక్కించుకున్నది. అనంతరం అధికార పార్టీ టీఆర్ఎస్ వేసిన వ్యూహంలో ఆ పార్టీ చిక్కిపోయింది. ఎన్నికైన వారంతగా మెల్లగా గులాబీ దళంలో చేరిపోయారు. ఆ తరవాత ఏ ఎన్నికలు వచ్చినా నామ మాత్రపు విజయాలు కూడా సాధించలేక పోయింది. మునుగోడులో డిపాజిట్ కూడా దక్కలేదు. కనీసం డిపాజిట్ అయినా కాపాడుకోలేని దీనస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. వీటన్నింటికీ ప్రధాన కారణం పార్టీని గాడిన పెట్టే నాయకుడు లేకపోవడం. దీనికి తోడు నాయకుల స్వయంకృతాపరాధం కారణంగా ఉన్న ఇంటికి నిప్పు పెట్టుకున్న మాదిరి తయారైంది. ప్రస్తుతం పరిస్థితులు చక్కదిద్దేం దుకు జాతీయ నాయకత్వం దృష్టి సారించింది. రేవంత్‌రెడ్డికి పార్టీ పగ్గాలు అప్పగించాక.. అతడికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చేందుకు ప్రయత్నించినా సాధ్యం కావడం లేదు.అందుకే అసమ్మతి స్వరాలు వినిపిస్తూనే ఉన్నాయి. రేవంత్ రెడ్డిని మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి, జగ్గారెడ్డి, భట్టి విక్రమార్కలు ఎవరికి వారే యమునాతీరే అన్నట్లుగా ఉన్నారు. తొలినాళ్లలో రేవంత్‌రెడ్డి కూడా తనకు వ్యతిరేకంగా ఉన్న నాయకులను మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నించారు. తనను వ్యతిరేకించే పెద్దలను పార్టీ అధిష్టానం ద్వారా నచ్చచెప్పి ముందుకు తసీఉకుని వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో గత మేలో వరంగల్ రాహుల్ సభతో పార్టీ ఉనికిలో ఉందని ప్రజలకు చాటి చెప్పడంతో పాటు తామంతా ఐకమత్యంతో ఉన్నామని రుజువు చేసే ప్రయత్నం చేశారు. ఇదే జోష్‌ను కొనసాగిస్తే అధికారంలోకి రావచ్చన్న ధీమాలో రేవంత్ రెడ్డి ఉన్నారు. ఇకపోతే రాష్ట్రంలో పార్టీకి ప్రధానంగా నాయకత్వ లోపం వెంటాడుతున్నది. చాలా నియోజకవర్గాల్లో ఆ పార్టీకి పెద్ద దిక్కు లేరు. అందుకే పార్టీ మాజీ నాయకులను రేవంత్ అడపాదడపా కలుస్తున్నారు. వారందరినీ కూడా పార్టీలో చేర్చుకోవాలని యోచిస్తున్నారు. ఇక సీనియర్లను రేవంత్‌రెడ్డి కలుపుకొని పోయే ప్రయత్నాలు చేస్తున్నారు. జానారెడ్డి, షబ్బీర్ అలీ, కోమటిరెడ్డి సోదరులు, మల్లు భట్టి విక్రమార్క, వీహెచ్, జగ్గారెడ్డి, తదితర నాయకులతో సఖ్యత పెంచుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. వారితో సన్నిహిత సంబంధాలు కొనసాగించాలన్న తపన కనబర్చారు. అయితే పార్టీలో పట్టు సాధిస్తనే ప్రజల్లోకి వెళ్ళినా ప్రయోజనం ఉంటుంది. ఇటీవల రేవంత్‌రెడ్డి చేపట్టిన యాత్ర అద్భుతంగా కొనసాగింది. పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సొంత నియోజకవర్గం గజ్వేల్‌లో రేవంత్ సభ ఊహించని రీతిలో విజయవంతమైంది. దీంతో అధికార పార్టీలో కొంత వణుకు మొదలైంది. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే హస్తం పార్టీ తెలంగాణలో కొంత మెరుగ్గానే ఉంది. పార్టీ నాయకత్వం కూడా దృష్టి సారిస్తే మళ్లీ విజయాలబాట పట్టే అవకాశం ఉంది. రేవంత్ రెడ్డి, ముఖ్యనాయకులు అంతా వరుస సమీక్షలు నిర్వహిస్తూ పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే పనిలో ఉన్నారు. ఈ క్రమంలో తాజా పరిణామాలు మళ్లీ ఒక్కసారిగా కాంగ్రెస్‌లో కుదుపు తీసుకుని వచ్చాయి.

మర్రి శశిధర్ రెడ్డి, ఏలేటి మహేశ్వర్ రెడ్డిలు పార్టీని వీడారు. మరికొందరు కూడా గోడదూకేందుకు సిద్దంగా ఉన్నారు. కప్పల తక్కెడ లాంటి కాంగ్రెస్‌ను కాపాడడం ఎవరి తరం కాదని వారికి వారే రుజువు చేసుకుంటున్నారు.

# ఆర్థిక అసమానతల తొలగింపునకే దళితబంధు

**మొదటిపేజీ తరువాయి..**
మహిళల చేతుల్లోనే ఉందని గట్టిగ విశ్వసించే వారిలో సీఎం కేసీఆర్ ముందుంటారని మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. అందుకే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. వడ్డీ లేని రుణాలు, ఒంటరి మహిళలకు పింఛన్లు, ఆరోగ్య పరిరక్షణకు న్యూట్రీషన్ కిట్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, అమ్మవడి వంటి అద్భుతమైన పథకాలను రూపిందించిన మహానేత సీఎం కేసీఆర్ అని



వెల్లడించారు. మహిళల భద్రతకై షీ టీమ్స్, మహిళల కష్టాలను రూపు మాపేందుకు మిషన్ భగీరథ వంటి విప్లవాత్మకమైన పథకాలను అమలుచేస్తున్నారని తెలిపారు. అసలు అభివృద్ధి, సంక్షేమం అంటేనే 2014కు ముందు ఆ తరువాత అని చెప్పుకోవాల్సిన పరిస్థితులు ఉత్పన్నమయ్యాని చెప్పారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన వ్యవసాయ విప్లవం యావత్ భారతదేశంలోనే పెను రికార్డులను సృష్టిస్తుందన్నారు. 2014కుముందు తెలంగాణ ప్రాంతంలో 60 లక్షల ఎకరాలు మాత్రమే సేద్యానికి నోచుకోగా 2020-21 నాటికి కోటి 35 లక్షల ఎకరాలకు పెరిగిందన్నారు. వ్యవసాయంలో 117శాతం విజయాలను నమోదు చేసుకున్న తెలంగాణలో 2014కు పూర్వం కేవలం 25 నుంచి 30 లక్షల మెట్రిక్ టన్నుల వ్యవసాయ ఉత్పత్తులు ఉండగా, నేడు పంజాబ్ రాష్ట్రాన్ని మించి పోయేలా మూడు కోట్ల టన్నులకు ఉత్పత్తికి పెరిగిందన్నారు. గత ఎనిమిదేండ్లుగా వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.45 లక్షల కోట్లు ఖర్చు పెడితే అందులో రూ.1.61 లక్షల కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు, రూ.1.27 లక్షల కోట్లు పంట కొనుగోళ్లకు, రూ.59 వేల కోట్లు ఉచిత విద్యుత్‌కు, రూ.67 వేల కోట్లు రైతుబంధు పథకానికి, రూ.18 వేల కోట్లు రైతు రుణమాఫీ పథకానికి ఖర్చు చేసిన రైతు బాంధావుడు సీఎం కేసీఆర్ అని చెప్పారు. పల్లె ప్రగతి-పట్టణ ప్రగతితో వైకుంఠదామలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, నర్సరీలు, పక్కారోడ్లతో పాటు ట్రాక్టర్, ట్రాలీని ఏర్పాటు చేసుకుని ప్రగతిని పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఘనతకెక్కారని వెల్లడించారు. శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ యావత్ భారతదేశానికే గర్వకారణంగా నిలిచిందన్నారు. వైద్య కళాశాలలను పెంచడంతో అత్యంత ఆధునిక పరిజ్ఞానంతో కూడిన వైద్యం సామాన్యుడికి అందుతుందని చెప్పారు. మైనార్టీల జీవితాల్లో ముందెన్నడూ లేని ఆత్మస్థైర్యం తెలంగాణ ఏర్పడి ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చాకే పెరిగిందన్నారు. బడుగుల సంక్షేమానికి భరోసా అందించడమే కాకుండా వారిని సుసంపన్నం చేసేందుకు చేపట్టిన పథకాలు అద్భుతమైన ఫలితాలు అందిస్తున్నాయన్నారు.

# తెలంగాణలో తాలిబన్ల రాజ్యం

### మరోమారు విమర్శలు గుప్పించిన షర్మిల

### బెయిల్‌పై జైలు నుంచి విడుదల

**హైదరాబాద్,ఏప్రిల్25,(ప్రజా మంటలు) :** పోలీసులు తనపై దురుసుగా ప్రవర్తించారని వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపించారు. తనపై దాడి చేస్తారనే కారణంతోనే పోలీసులను నెట్టేశానని చెప్పారు. జైలు నుంచి విడుదలయిన షర్మిల మీడియాతో మాట్లాడారు. మళ్లీ వచ్చేది తమ ప్రభుత్వమేనని కేసీఆర్ అంతు చూస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. బోనులో పెట్టినా పులి.. పులినేనని ఇంతకింత అనుభవిస్తవ్ కేసీఆర్.. జాగ్రత్త అంటూ హెచ్చరించారు. ఏప్రిల్ 26న ఇందిరా పార్కు దగ్గర దీక్ష కొనసాగుతుందన్నారు. అరెస్ట్ వారెంట్ ఇవ్వకుండా తనను అరెస్ట్ చేశారని షర్మిల అన్నారు.

పోలీసులు తనను అరెస్ట్ చేసినప్పుడు మహిళా పోలీసులు లేరని చెప్పారు. తన కారుకు అడ్డుపడటానికే కారణమేంటో పోలీసులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తాను రాజశేఖర్ రెడ్డి బిడ్డనని కేసీఆర్ తాటాకు చప్పుళ్లకు భయపడబోనన్నారు. మీరు ఎంత తొక్కాలని చూస్తే అంతా స్పీడ్‌తో పైకి ఎదుగుతాననిఅన్నారు. తెలంగాణ అఫ్గనిస్తాన్ లా మారిందని.. తాలిబన్ల పాలన నడుస్తోందని విమర్శించారు షర్మిల. పోలీసులను కేసీఆర్ కుక్కల్లా.. తొత్తుల్లా వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. పోలీసులు తనపై దాడి చేసిన వీడియోలు లేకుండా చేశారని చెప్పారు. వాళ్లకు కావాల్సిన వీడియోలు వాళ్లు వైరల్ చేసుకున్నారని తెలిపారు. తనపై పోలీసులు మ్యాన్ హ్యాండ్ లింగ్ చేశారని ఆరోపించారు. మంత్రి హరీశ్ రావు ఇంత కన్నా దారుణంగా కొట్టారని..కేటీఆర్ ఇంతకన్నా బూతులు తిట్టారని షర్మిల గుర్తు చేశారు. వాళ్లపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఇంటికో ఉద్యోగం, నిరుధ్యోగ భృతి ఏమైందని కేసీఆర్ ను ప్రశ్నించారు షర్మిల. అసలు తెలంగాణలో కేసీఆర్ కు పాలన చేతనవుతుందా? అని ప్రశ్నించారు. ఒక్క హామీనైనా నిలబెట్టుకున్నారా? అని ధ్వజమెత్తారు. ప్రతిపక్షాలు గొంతు విప్పితే నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఒక్కరికైనా డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇచ్చారా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కేసీఆర్ విఫలమయ్యారని అన్నారు.

# స్వదేశానికి చేరుకున్న లంకేయులు

### భారత్ సాయానికి శ్రీలంక కృతజ్ఞతలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్25,(ప్రజా మంటలు):** హింసాత్మక ఘటనలతో అట్టుడుకుతున్న సూడాన్‌లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ కావేరి' కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా సూడాన్ ఓడరేవుకు దాదాపు 500 మంది వరకు భారతీయులు చేరు కున్నారు. ఈ క్రమంలో భారత్ మరోసారి తన పెద్ద మనసు చాటుకుంది. శ్రీలంకకు అండగా నిలిచింది. శ్రీలంక దేశస్థులను సూడాన్ నుంచి తరలించడానికి శ్రీలంక ప్రభుత్వానికి భారత్ సహకారం అందిస్తోంది. ఈ విషయంపై శ్రీలంక.. భారత్ కు ధన్య వాదాలు తెలిపింది. భారత్ సాయంతో మరికొన్ని రోజుల్లో శ్రీలంక దేశస్థులందరినీ సురక్షితంగా స్వదేశానికి తీసుకురాగలమని శ్రీలంక ధీమా వ్యక్తం చేసింది.

# ఛార్జింగ్ సమయంలో ఫోన్‌లో వీడియో

### ఫోన్ పేలడంతో చిన్నారి మృతి

**తిరువనంతపురం,ఏప్రిల్25,(ప్రజా మంటలు):** కేరళలో సెల్‌ఫోన్‌లో వీడియో చూస్తుండగా..పేలి ఓ చిన్నారి మృతి చెందింది. మొబైల్‌లో వీడియోలు చూస్తున్న సమయంలో ఆ ఫోన్ పేలి చిన్నారి చనిపోయింది. కేరళలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది. అశోక్‌కుమార్, సౌమ్య దంపతుల కుమార్తె ఆదిత్యశ్రీ. ప్రస్తుతం ఆమె వయసు 8 సంవత్సరాలు. క్రైస్ట్ న్యూ లైఫ్ స్కూల్‌లో మూడో తరగతి చదువుతోంది. సోమవారం రాత్రి 10.30 గంటల ప్రాంతంలో మొబైల్ కు ఛార్జింగ్ పెట్టి వీడియోలు చూస్తున్న టైమ్ లో ఒక్కసారిగా మొబైల్ పేలిపోయింది. పెద్ద శబ్ధం రావ దంతో ఆదిత్యశ్రీ తల్లిదండ్రులు వెంటనే అప్రమత్తం అయ్యారు. కిందపడి పోయిన ఆదిత్యశ్రీని ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆదిత్యశ్రీ చనిపోయినట్లుగా డాక్టర్లు తెలిపారు. చిన్నారి చేతిలో మొబైల్ ఫోన్ పేలటంతో.. చేతికి, ముఖానికి తీవ్ర గాయాలు అయ్యాయి. చిన్నచిన్న ఎల క్ట్రానిక్స్ రవ్వలు చిన్నారి ముఖానికి గుచ్చుకోవటంతోపాటు.. భారీ శబ్దం రావటంతో చిన్నారి ఇంట్లోనే స్పృహ కోల్పోయింది. ఆ వెంటనే కారులో ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. తీవ్రగాయాలతోపాటు కరెంట్ షాక్ కూడా కొట్టిందని.. అందుకే చిన్నారి చనిపోయిందని డాక్టర్లు చెప్పారు.

# నగరంలో గాలివాన బీభత్సం


**హైదరాబాద్,ఏప్రిల్25:** హైదరాబాద్లో ఒక్కసారిగా వాతావరణ మారిపోయింది. గాలి వాన బీభత్సం సృష్టించింది. గాలి దుమారంతో పాటు చాలా ప్రాంతాల్లో ఈదురుగాలులు, ఉరుములతో కూడిన వర్షం పడింది. కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్, జగద్గీర్ గుట్ట, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్, మాదాపూర్, గచ్చిబౌలి లలో ప్రాంతాల్లో గాలి దుమారంతో పాటు వర్షం పడుతోంది. 30 నుంచి 40 కి.మీ వేగంతో గాలులు వీచాయి. గాలి దుమారంతో చాలా చోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. కొన్ని చోట్ల కరెంట్ పోవడంతో జనం ఇబ్బంది పడ్డారు. చార్మినార్ ,ఖైరతాబాద్, శేర్ లింగంపల్లి, ఎల్బీ నగర్ లో జోన్ లో రెయిన్ వర్షాలు భారీగా పడే అవకాశం ఉంది. విపరీతమైన ఈదురుగాలులు వీయడంతో జీహెచ్ఎంసీ అలర్ట్ అయ్యింది. ఈ గాలులు బలంగా వీచే అవకాశము న్నందున నగర ప్రజలు బయటకు రావొద్దని సూచించారు అధికారులు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రాకూడదని హెచ్చరించారు.

# కెసిఆర్‌కు అవకాశమిస్తే అవినీతి తెరతీసారు

**మొదటిపేజీ తరువాయి..**
ఉన్న అండర్ స్టాండ్ ఏంటీ?.. అలాగే ఎంఐఎం, బీఆర్ఎస్.. ఈ రెండు పార్టీలకు బీజేపీతో ఉన్న అవగాహన ఏంటని ప్రశ్నించారు. జనగణనను వెంటనే మొదలు పెట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని భట్టి విక్రమార్క అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్‌ను తీసుకురావాలని కోరుతున్నామన్నారు. రూ. రెండు లక్షల 90 వేల కోట్ల బ్జడెట్ కేటాయించి.. 54 శాతం ఉన్న బీసీలకు ఐదు శాతం బ్జడెట్ ఇస్తారా? అని ప్రశ్నించారు. బీసీలకు 50 శాతం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు

**మొదటిపేజీ తరువాయి..**
బుచ్చిబాబు, అమన్దీప్ దల్, అర్జున్ పాండేలపై ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. లిక్కర్ స్కాం కుంభకోణానికి సంబంధించి సీబీఐ రెండో ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. రెండో ఛార్జ్ షీట్‌లో మనీష్ సిసోడియా,



బుచ్చిబాబుపై కీలక అభియోగాలు మోపింది. లిక్కర్ కేసుకు సంబంధించి దర్యాప్తులోని కీలక అంశాలను సీబీఐ రెండో ఛార్జ్ షీట్ లో పొందుపరిచింది. గత నవంబర్ లో సీబీఐ మొదటి ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. మొదటి ఛార్జ్ షీట్ దాఖలు తరువాతే మనీష్ సిసోడియాను అరెస్టు చేయడంతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సహా పలువురిని ప్రశ్నించింది సీబీఐ. మనీష్ సిసోడియాను ఫిబ్రవరిలో అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. మరోవైపు తన మధ్యంతర బెయిల్ గడువును పొడిగించాలని శరత్ చంద్రారెడ్డి పిటిషన్ దాఖలు చేశాడు. పిటిషన్ ను విచారణకు స్వీకరించిన ప్రత్యేక కోర్టు.. ఈడీకి నోటీసులు జారీ చేసింది. ఏప్రిల్ 27వ తేదీన విచారణ జరపనుంది న్యాయస్థానం. ఏప్రిల్ 1న రౌస్ అవెన్యూ కోర్టు శరత్ చంద్రారెడ్డికి మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తన భార్య ఆరోగ్యం సరిగా లేదని, కొన్ని ముఖ్యమైన విషయాల్లో చికిత్స తీసుకోవాల్సి ఉందని ఆరు వారాల పాటు బెయిల్ ఇవ్వాలని న్యాయస్థానాన్ని శరత్ చంద్రా రెడ్డి కోరారు. శరత్ చంద్రారెడ్డి భార్య అనారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని.. మానవతా కోణంలో నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది న్యాయస్థానం.

## అంగన్వాడి కేంద్రాల్లో వార్షికోత్సవ వేడుకలు

**సారంగాపూర్ ఏప్రిల్ 25( ప్రజామంటలు):** సారంగాపూర్ మండలం రేచపల్లి సెక్టర్లో రాచపల్లి లచ్చా నాయక్ తాండ, రంగ పేట అంగన్వాడి కేంద్రాల్లో మంగళవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య



అతిథులుగా గ్రామ సర్పంచ్ అజ్మీరా శ్రీలత, గ్రామ కార్యదర్శి శారద, ఐసిడిఎస్ సూపర్ వైజర్ శైలజ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే ఆట పాట కథలు, నృత్యాలతో ఆహుతులను అలరింప జేశారు. అనంతరం అతిథులు, సూపర్ వైజర్ శైలజ మాట్లాడుతూ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని మాత్రమే పిల్లల కు అందించాలి అని అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి వద్ద కిచెన్ గార్డెన్ పెట్టుకొని ఆకుకూరలు, కూరగాయలు చెట్లను పెంచడం ద్వారా మనకు మంచి న్యూట్రీషన్లు కలిగిన ఆహారాన్ని అందిస్తాం అని సూచించారు. పూర్వ ప్రాథమిక విద్య పై అవగాహన కల్పించారు. నైపుణ్యత కలిగిన విద్యార్థిని విద్యార్థులకు గ్రేడుల వారీగా అసైన్మెంట్ పాత్రలు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సుజాత, స్వప్న, జమున, శ్యామల, తిరుపతమ్మ, ఆయాలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

## టీ. సెర్ప్ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు ప్రారంబించిన సర్పంచ్ అందే స్వరూప

**చిగురుమామిడి ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** గ్రామంలో టీ సెర్ప్ (ఐకేపీ) ఆధ్వర్యంలో సోమవారం సర్పంచ్ అందే స్వరూప చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. సర్పంచ్...మాట్లాడుతూ నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ





మద్దతు ధర గ్రేడ్ 2060/-,కామన్ ధర 2040/-పొందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోట సతీష్ సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చింతపూల అంజయ్య, మాజీ జెడ్పిటిసి అందే స్వామీ, వార్డ్ మెంబర్ ఎస్.కె సిరాజ్ పాష, మండల రైతు సంఘం కన్వీనర్ కాంతాల శ్రీనివాసరెడ్డి, అందే పోచయ్య, ఎండి ఉస్మాన్ పాషా, చెప్యాల సంతోష్, చింతపూల తిరుపతి, బుర్ర స్వామీ,ఐకెపి సీసీ దుబ్బాక వెంకటేశ్వర్లు, మహిళలు, హమాలీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని

### హుస్నాబాద్ - జనగామ రహదారిపై రైతుల ఆందోళన

**జనగామ ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** దాదాపు రెండు రోజుల నుంచి భారీ రాళ్ల వర్షం కురవడంతో చేతికొచ్చిన ఆరుగాళ్ల పంట నష్టపోయామని గానుగు పహాడ్



గ్రామానికి చెందిన రైతులు స్థానిక జనగామ- హుస్నాబాద్ హైవే రోడ్డు పై బైట్రాయించి సుమారు నాలుగు గంటల పాటు ఆందోళన చేశారు. అనంతరం టైర్లను గడ్డిమోపులు రోడ్డుపై వేసి వాహనాలను అడ్డుకొని పోనివ్వకుండా రోడ్డుపై గడ్డి వేసి కాల్చారు. అనంతరం వివిధ గ్రామాలను సందర్శించి ధర్నా చేసిన రైతులకు సిపిఎం నాయకులు మద్దతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బోడ నరేందర్, పోతూకునూరి ఉపేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగ సందీప్, జిఎంపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కన్నబోయిన బాలరాజ్, నాయకులు దడిగ రాజు, ఔషెట్టి గట్టయ్య, తాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పొలంపల్లి గ్రామ పంచాయితీ ఆకస్మిక సందర్శన

### గ్రామంలో క్రీడా ప్రాంగణం ఎందుకు సరిచేయలేదు

### పత్రిక ప్రకటనలు వచ్చినా స్పందించని అధికారులు

**తిమ్మాపూర్ ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పొలంపల్లి గ్రామపంచాయితీ తీన్మార్ మల్లన్న టీం ఆకస్మికాంగ సందర్శించారు. గ్రామంలో క్రీడాకారులకు ఏర్పాటు చేసిన క్రిడా మైదానం గుట్ట బండ మీద ఉండగా గతంలో తీన్మార్ మల్లన్న టీం సందర్శించి పత్రికలలో కూడా ప్రచురించగా ఎలాంటి మార్పులు చేయలేదని పంచాయితీ సెక్రెటరీని అడిగి తెలుసుకున్నారు. సెక్రెటరీ గుడిపెల్లి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..... ప్రభుత్వం తరపున నిధులు రావడం లేదని, పంచాయితిలో కూడా డబ్బులు లేవని, వారు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు,



అనంతరం జిల్లా అధ్యక్షుడు అఖిల్ పాషా రెవెన్యూ అధికారులకు ఫోన్ చేసి క్రీడామైదానాన్ని చదును చేయించాలి, లేదంటే ఇంకా వేరే చోట ప్రభుత్వ భూమిని కేటాయించి క్రీడాకారులకు మైదానాన్ని అందుబాటులో తేవాలని అన్నారు. కార్యదర్శి మరియు కరొబార్ తో మాట్లాడుతూ గ్రామంలో పన్నుల వసూళ్లు, కమర్షియల్ టాక్స్, నల్లా పన్నుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిధులు మంజూరు కాకపోవడంతో గ్రామ అభివృద్ధి పనులు చేయలేక పోతున్నామని అన్నారు. ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే కి నివేదిక పంపించి గ్రామం అభివృద్ధి చేయాలని అఖిల్ పాషా వెల్లడించారు.











# సంబరంగా జరిగిన భారాస ఆవిర్బావ దినోత్సవ వేడుకలు











**జగిత్యాల ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** పట్టణంలో భారాస పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని 20వ వార్డులో సంబురంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వార్డులో నాయకులతో కలిసి వార్డు అధ్యక్షుడు ఆకుబత్తిని (గౌరి) శ్రీనివాస్ బీఆర్ఎస్ జండా ఎగురవేసి జై తెలంగాణ .. జై కేసీఆర్ అంటూ జై సంజయ్ కుమార్ అంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నాయకత్వంలో పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి తీసుకురావాలని వార్డులో బీఆర్ఎస్ పార్టీ ని గెలిపించాలని వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురిక్యాల సర్వేశ్వర్, చెట్ పెల్లి సుధాకర్, మానపురి శ్రీనివాస్, వేణుగోపాల్, సాయి ప్రణీత్, రాజేశం, జగన్, సాకేత్, గంగాధర గౌడ్, జయంత్ నేత తదితరులు పాల్గొన్నారు.

**జగిత్యాల రూరల్ నర్సింగాపూర్ లో .....**

నర్సింగాపూర్ లో భారాస పార్టీ ఆవిర్భావ దినోత్సవం జెండా పండుగలో పాల్గొన్న సర్పంచ్ గడ్డం సరోజన మల్లారెడ్డి, ఎంపిటిసి మహేశ్, నర్సింగాపూర్ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు గడ్డం గంగా రెడ్డి, జనగాం రమేశ్, పులి తిరుపతి గౌడ్, బి. తిరుపతి, రాజీ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు.

**జగిత్యాల రూరల్ రఘురాముల కోట లో .....**

రఘురాముల కోటలో భారాస పార్టీ ఆవిర్భావ దినోత్సవం జెండా పండుగలో పాల్గొన్న గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు కల్లూరి హరీష్, ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి, వార్డ్ మెంబర్ సురేశ్, రాజేందర్, రంజిత్, సాగర్, గంగన్న, మల్లేశ్, శ్రీను, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు.

**కోరుట్ల లో.......**

కోరుట్ల లో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ వేడుకలను ప్రతి ఒక్క వార్డులో ఘనంగా నిర్వహించారు. 24వ వార్డులో, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్,15వ వార్డులో ఆడెపు కమలా మధు, 32వ వార్డ్ లో జిందం లక్ష్మి నారాయణ మిగితా వార్డుల్లో ఆయా వార్డ్ కౌన్సిలర్లు బీఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించారు. తర్వాత బీఆర్ఎస్ శ్రేణులు నియోజకవర్గ ప్లీనరీకి మెట్టుపల్లి తరలి వెళ్లారు.

**ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం దేవాపూర్ గ్రామంలో.....**

దేవాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు జెండా ఎగరవేసి, మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. టిఆర్ఎస్వి నాయకుడు అబ్దుల్లా మాట్లాడుతూ.... తెలంగాణ వచ్చిన తర్వాత పల్లె రూపురేఖలే మారాయని అన్ని కులాలకు మతాలకు సమన్యాయం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ అలాగే బోత్ శాసనసభ్యులు రాథోడ్ బాపురావు అభివృద్ధి పథంలో నియోజకవర్గాన్ని నడిపిస్తున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంతోష్ సిలార్ భూమన్న, షబ్బీర్, గంగన్న నారాయణ, నయీం మహేందర్, బుచ్చన్న గంగన్న, పోచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

**కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ లో.....**


రాష్ట్ర మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మానకొండూర్ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ ఆదేశాల మేరకు ఉదయం 8:30 గంటలకు మాన కొండూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచయితీల్లో మండల, కేంద్రాలలో బీఆర్ ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణలో భాగంగా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు సర్పంచ్ నుస్తులాపూర్ రావులరమేష్ అధ్యక్షతన గ్రామశాఖ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు దూల్గుంటి సంజీవరెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యంపిటిసి కొత్త తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ కో-అప్షన్ సభ్యులు సయ్యద్ తాజోద్దీన్, వార్డు సభ్యులు తమ్మనవేణి గట్టయ్య, గ్రామ కో-అప్షన్ సభ్యులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, తమ్మనబోయిన కనుకయ్య, మండల మైనార్టీ సేల్ మహ్మద్ అజారోద్దీన్ గుడి చైర్మన్ నూనె సురేష్, గ్రామ సీనియర్ నాయకులు ఎన్నంబాల్ రెడ్డి, వంగాల సంజీవరెడ్డి, ఇనుకొండ రాజిరెడ్డి, వంగాల మల్లారెడ్డి గ్రామశాఖ తదితరులు పాల్గొన్నారు.

**జనగామ 2వ వార్డులో .......**

భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనగామ శాసన సభ సభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పిలుపు మేరకు 2వ వార్డులో వార్డు అధ్యక్షులు మడికొండ నర్సింలు ఆధ్వర్యంలో జెండా పండుగ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతథులుగా కౌన్సిలర్ అనిత వాంకుడోత్ మాట్లాడుతూ వచ్చే శాసన సభ ఎన్నికలలో ముత్తిరెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించి మంత్రిగా చూడాలని, జనగామ నియోజక వర్గ ప్రజలు నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యేని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మంగోలి శైలేష్, వార్డు యూత్ అధ్యక్షులు సునీల్ గవాస్కర్, యూత్ కార్యదర్శి కిరణ్, పట్టణ మహిళ ఉపాధ్యక్షురాలు కంతి విజయ, బీసీ సెల్ అధ్యక్షులు రమేష్, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**జనగామ ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలో భవన నిర్మాణరంగ కార్మికులకు 2017 సంవత్సరము నుండి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ హైదరాబాదులో కార్మిక శాఖ అధికార్లను మంగళ వారం కలిసి జనగామ ఏఐటీయూసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. డబ్బులు బ్యాంకులో జమ చేసిన నేటికి ఇవ్వలేదని, బ్రాండెడ్ మ్యాన్డేట్ పారాలు పూర్తి చేసి పంపిన ఆ డబ్బులు రాలేదని, వెంటనే పరిష్కరించాలని నాయకుల కోరారు. 2022 నవంబర్ నుండి ఇప్పటివరకు జిల్లాలో సుమారు 1400 ఫైల్స్ పెండింగ్ లో ఉన్నాయని, తక్షణమే వాటిని పరిష్కరించి పేద కార్మికులను ఆదుకోవాలని జనగామ ఏఐటిసి భవన నిర్మాణ రంగ కార్మికుల జిల్లా గౌరవాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి, ఏఐటియుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భవన నిర్మాణ రంగ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, పాకాల స్వామి, పాతూరి సుగుణమ్మ కలిసి, హైదరాబాదులో గల రాష్ట్ర రాష్ట్రస్థాయి అధికారులైన అడిషనల్ కమిషనర్ ఆఫ్ లేబర్ గంగాధర్, జాయింట్ కమిషనర్ చతుర్వేది, డిప్యూటీ కమిషనర్ నీలమ్మ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అరుణకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సమస్యలను గుర్తించిన అధికారులు మే నెలలో కార్మికులకు డబ్బులు అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.పెండ్లి కానుక ప్రసూతి ఆర్థిక సహాయాన్ని లక్ష రూపాయలకు పెంచాలని, ప్రమాద మరణానికి 10 లక్షల రూపాయలు సహజ మరణానికి మూడు లక్షల రూపాయలు పెంచాలని, నిర్మాణ కార్మికునికి 65 సంవత్సరాల వరకు గుర్తింపు



కార్డు ఇవ్వాలని, కార్మికులకు సెంట్రింగ్ మిల్లర్ల కొరకు, కార్మిక బంధువు ద్వారా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు 3000 రూపాయలు నెలకు పెన్షన్ ఇవ్వాలని, జనగామలో ఈఎస్ఐ ఏర్పాటు చేసి కార్మికులకు కారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తదితర డిమాండ్లు వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం పై స్పందించిన రాష్ట్ర కార్మిక శాఖ అధికారులు తప్పనిసరి పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

## జాతీయ విపత్తు సహాయక నిధి నుండి ఎకరానికి 50 వేలు ఇవ్వాలి

**● మాజీ ఎమ్మెల్యే సిహెచ్. రాజారెడ్డి**

**జనగామ ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతులకు జాతీయ విపత్తు సహాయక నిధి నుండి ఎకరానికి 50 వేలు ఇవ్వాలని జనగామ మాజీ ఎమ్మెల్యే, సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్. రాజారెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు మంగళవారం జనగామలో ఒక ప్రకటన విడుదల చేశారు. జనగామ జిల్లాలో భారీగా కురిసిన వడగండ్ల వాన వలన వేలాది ఎకరాల్లో వరి, మామిడి తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రైతులు కోట్లాది రూపాయల్లో నష్టానికి గురైనారని, జనగామ, బచ్చన్నపేట, నర్మెట, రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాల్లో వందలాది మంది రైతులు ఈ వడగండ్ల వాన వల్ల దెబ్బతిన్నారని అన్నారు. వర్షంలో గింజలన్ని రాలి గడ్డి చేతికొచ్చే



పరిస్థితి లేదని, మామిడికాయలు రాలి ఒక కూడా మిగలకుండా అయిందని, ముందుగా వరి కోసిన రైతులు ,ఐకెపి సెంటర్ల వద్ద, వ్యవసాయ మార్కెట్లో పోసిన ధాన్యం తడిసి ముద్ద అయిందని,వెంటనే వ్యవసాయ అధికారులు రెవెన్యూ అధికారులు రైతు పొలాల వద్దకు వెళ్లి పూర్తి వాస్తవ రిపోర్టుతో నివేదికలు తయారు చేయాలని, అలాగే తడిచిన ధాన్యమును ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సిపిఐ పార్టీ తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రైతులకు ధైర్యం కలిగించి ఆదుకోవడానికి, కేంద్ర ప్రభుత్వం రాజకీయాలు చేయకుండా జాతీయ విపత్తు సహాయక నిధి నుండి ఎకరాకు 50 వేల రూపాయలు తక్షణమే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ప్రకటించిన పదివేల రూపాయలను వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని రాజారెడ్డి కోరారు.

## పిల్లలు (కవిత)



పాలనవ్వులు
తోటలో విరిసిన పువ్వులు
కన్నవాళ్ళ ప్రతిబింబాలు
రేపటి చరితకు సాక్షి
భూతాలు
వస పిట్టలు వీళ్ళు
కల్లాకపటమెరుగనిదైవ
స్వరూపులు
కొత్త స్వరాలు ఆలపించే కోయిలలు
పురివిప్పి ఆడే నెమళ్లు
ముద్దు మురిపాల మూటలు
రేపటి తరానికి ఆశాజ్యోతులు
నింగిన వెలిగే చుక్కలు
నేలన ఎదిగే మొక్కలు
పిల్లలు ఆనందపు ఎల్లలు చెరిపిన
మంచి ఆకతాయిలు
నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు

రచన:అంకాల సోమయ్య
దేవరుప్పుల, 9640748497

## అయ్యప్ప ఆలయంలో ఘనంగా శ్రీశ్రీ లలిత సహస్ర నామ యజ్ఞం

**జగిత్యాల ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** ఆది శంకరాచార్య జయంతి పురస్కరించుకొని స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో 27 హోమ



కుండాలతో యజ్ఞం జరిగింది. శ్రీపాద లక్ష్మీనరసింహ శాస్త్రి ఆధ్వర్యంలో జరిగిన శ్రీ లలితా సహస్రనామ యజ్ఞం మరియు శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ మహా యజ్ఞం జరిగింది. వందల మంది జంటలు పాల్గొన్నారు. అనంతరం భక్తులందరికీ నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈనాటి కార్యక్రమంలో శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి సత్యం గురూజీ, టీవీ సత్యం సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

**బిసి సంక్షేమ సంఘము జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధిగా నింశ కవి వంశీ కృష్ణ నియామకం**



## బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**అక్కన్నపేట్ 25 ఏప్రిల్ (ప్రజామంటలు):** బిఆర్ఎస్ పార్టీ 22 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మోత్కులపల్లి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు కందారపు రాజమౌళి జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మోత్కులపల్లి గ్రామ సర్పంచ్ గొర్ల కుమారస్వామి మల్లంపల్లి ఎంపీటీసీ వేముల శ్రీనివాస్ అక్కన్నపేట మండల్ పార్టీ ఉపాధ్యక్షులు ఎలుపుగొండ రవీందర్ మాజీ సర్పంచ్ రావుల సమ్మయ్య వార్డు సభ్యులు జక్కుల రాజయ్య, టిఆర్ఎస్ నాయకులు వడ్లూరి తిరుపతి, బావు సదానందం గొర్ల ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల ఎమ్మెల్సీ ఎల్ రమణ నివాసంలో జగిత్యాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గం లోని వర్షకొండ, వేములకుర్తి, ఐలాపూర్ గ్రామాలలోని పద్మశాలి సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు కలసి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ కోలేటి దామోదర్ గుప్తా ని, ఎమ్మెల్సీ ఎల్ రమణ ని మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి పద్మశాలి సంఘ భవనాల అభివృద్ది కొరకు అదనపు నిదులు మంజూరు చేయాలని వినతి పత్రాలు అందజేశారు. ఎమ్మెల్సీ రమణ నిధుల నుండి మంజూరుకు తోడ్పడుతనని అన్నారు. పాల్గొన్న సంఘం అధ్యక్షులు రమేష్, శ్రీహరి, శ్రీనివాస్ తదతరులు



## కంటి వెలుగు ప్రోగ్రాం అందరూ సద్వినియోగం చేసుకోవాలి

**ఎల్కతుర్తి ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని హై స్కూల్ నందు కంటి వెలుగు ప్రోగ్రాం ప్రారంభించిన ఎంపీపీ మేకల





స్వప్న ప్రారంభం అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.... కంటి వెలుగు ప్రోగ్రాం పేదల పాలిట వరమని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ స్థానిక సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి వైస్ ఎంపీపీ తంగడ నగేష్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కదారి రాజు ఏఎన్ఎం ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# నితీశ్ కుమార్ ఐక్యతా యాత్ర!

జాతీయ రాజకీయాల్లో మార్పుతీసుకుని వచ్చి..మోడీకి వ్యతిరేకంగా గంట కట్టాలని తెలంగాణ సిఎం కెసిఆర్ ప్రయత్నాలు ప్రారంభించినా..ఏ ఒక్కరూ ముందుకు రాలేదు. కలసి నడుద్దామని ఒక్కరూ పట్టుబట్ట లేదు. గత మూడేళ్లుగా ఇదే పద్ధతి నడుస్తోంది. మోడీని గద్దె దించాలంటే రాజకీయా పార్టీల్లో ఐక్యత అవసరం. కలసి నడవాల్సి ఉంది. కానీ అలా జరగడం లేదు. కాంగ్రెస్ బలహీన పడడంతో ఆ బాధ్యతను విపక్ష ప్రాంతీయ పార్టీలు చేపట్టాల్సి ఉంది. కానీ చేపట్టడం లేదు. తాజాగా బీహార్ సిఎం నితీశ్ కుమార్ ఇప్పుడు రంగంలోకి దిగారు. అయితే గతంలో ఈ ప్రయత్నం చేసిన కెసిఆర్‌తో నితీశ్ ముందుగా చర్చించి ఉంటే కొంత బలం వచ్చేది. సమస్య ఎక్కడ వచ్చిందంటే..ఎవరు ముందుకు వచ్చినా ముందుగా ప్రధాని ఎవరన్న చర్చ తెరపైకి తెస్తున్నారు. దీంతో విపక్షాల్లో ఐక్యత కానరావడం లేదు. దీనికి కారణం కూడా లేక పోలేదు. కేవలం ప్రధాని పదవిని ఆశిస్తున్న వారంతా జట్టు కట్టడంలో వెనకబడి పోతున్నారు. ప్రజలపై దొంగప్రేమ నటిస్తున్న వారికి కలసికట్టుగా పోరాటం చేయాలన్న సంకల్పం ఉండడం లేదు. మోడీని పడ గొట్టడమెలా.. అంటూ తొడగొడుతన్న పార్టీల్లో జాతీయ ఐక్యత కానరావడం లేదు. జాతీయ విధానాలు ప్రకటించడం లేదు. పదేళ్ల పాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ పార్టీ కూడా తమ జాతీయ విధానం ఏమిటో ప్రకటించడం లేదు. తాజాగా నితీశ్ కుమార్, తేజస్వీ యాదవ్ కలసికట్టుగా బయలుదేరారు. ఇంతకు ముందే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున కర్గే, రాముల్ గాంధీలను కలిశారు. ఆప్ అధినేత కేజ్రీవాల్ ను కలిశారు. తాజాగా మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్‌లను కలిశారు. కలసి పోరాడుదామని నితీశ్ కుమార్ సూచించారు. అయితే అంతా తలూపి ఒకే అన్నారు. కానీ గట్టిగా, ధృడచిత్తంతో కలసికట్టుగా బయలు దేరడం లేదు. అన్ని పార్టీల నేతలకు సొంత ఎజెండాలు ఉన్నాయి. దీంతో ఎవరికి వారు బిగుసుకుని కూర్చుంటున్నారు. మోడీకి కూడా ఇదే కలసివస్తోంది. దీనిని రాజకీయ పార్టీల నేతలు ముందుగా గమనించాలి. మోడీని పడగొట్టాలను కుం టున్న పార్టీల వారు..ఆయా రాష్ట్రాల్లో తాము ప్రజలకు ఏం చేస్తున్నామో ఆలోచించాలి. ఏ మేరకు ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామో అన్ని ఆత్మవిమర్శ చేసుకోవాలి. నగదు బదిలీ కార్యక్రమాలు తప్ప అభివృద్ధి కార్యాక్రమాలపై ఆయాపార్టీలకు చిత్తశుద్ధి లేదు. దేశాన్ని ఎలా ముందుకు నడిపించాలన్న ధ్యాస లేదు. ఎంతసేపు కేంద్రం ఏం పెట్టిందన్న ధోరణిలో పాలనచేస్తూ విమ ర్శలతో కాలం వెళ్లదీస్తున్నారు. ఎన్నికల వ్యూహకర్తగా



ప్రచారం అయిన ప్రశాంత్ కిశోర్ కూడా తొడ గొట్టి, రెచ్చగొట్టే కార్యకలాపాలనే చూపిస్తున్నారు తప్ప ..దేశా నికి కావాల్సిన ప్రత్యమ్నాయా మార్గాలను చూపలేకపోతు న్నారు. పార్టీల్లో దూకకుడు వ్యవహారం తీసుకుని వచ్చి మోడీని దింపుదామన్న నమ్మకం కలిగిస్తున్నా..ఆచరణ సాధ్యం కావడం లేదు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఎట్టిపరిస్థితుల్లోనూ గెలవకూడదని అన్ని పార్టీలకు కూడా బలంగానే ఉంది. కేంద్రంలో ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి రాకూడదని సీఎం కేసీఆర్ ఆలస్యంగా అయినా మేల్కొని పట్టుబడుతున్నారు. ఇందుకోసం తగిన వ్యూహాలు రచించా లని ఆయన ప్రశాంత్ కిశోర్ సూచనలతో ముందుకు సాగుతున్నారు. కేంద్రంలో ఆ పార్టీని ఓడించేందుకు రాష్ట్ర స్థాయిలో బీజేపీని వ్యతిరేకించే పార్టీలు పరస్పరం రాజీ పడాల్సిన అవసరం ఉంటుంది.

అందుకు ఆయన గతంలోనే ఇప్పుడున్న నేతలను కలసి వారి గుమ్మం ముందు నిలిచారు. కానీ ఒక్కరిలో కూడా పరివర్తన రాలేదు. అప్పుడే వచ్చివుంటే పరిస్థితి ఇంతదాకా వచ్చేది కాదు. అంతెందుకు కర్నాటక ఎన్నికల్లో కలసికట్టుగా కూడా పోటీచేయలేని దౌర్భా గ్యంలో పార్టీలు ఉన్నాయి. కాంగ్రెస్, జనతాదళ్, ఇతర పార్టీలు ఎవరికి వారు పోటీకి దిగుతున్నారు. నిజానికి కర్నాటకలో ప్రయోగం చేసి చూపివుంటే జాతీయ రాజకీయాల్లో ప్రభావం పడేది. కానీ అలాంటి ఏ అవకాశాన్ని వినయోగించుకునే స్థితిలో లేరు. రాష్ట్రాల్లో తమ అధికారం పదిలంగా ఉండాన్న ధ్యాస తప్ప మరోటి కానరావడం లేదు. ప్రధానంగా జాతీయ రాజకీయాలపై చర్చిస్తున్న కెసిఆర్, నితీశ్ కుమార్, మమతా బెనర్జీ లాంటి వారు కేవలం మోడీని దించడంపై గాకుండా.. దేశం గురించి చర్చించాలి. ప్రజల్లో చర్చ జరిగేలా చేయాలి. ప్రజల్లో వివిధ అంశాలపై ఏకాభిప్రాయం తీసుకుని రావాలి. జనతా ప్రయోగం లాంటి కదలిక తీసుకుని రావాలి. అప్పుడే ప్రజల్లో ఓ ప్రత్యమ్నాయం ఉందన్న స్ఫురణ కలుగుతుంది. జాతీయ స్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా చేపడుతున్న కార్యకలాపాల్లో బిఆర్ఎస్ ఇప్పటికే క్రియాశీలంగా ఉద్యమిస్తోంది. కానీ సహేతుక కారణాలు లేకుండా విరుచుకు పడుతోంది. కాంగ్రెస్‌తోనో, మరో పార్టీతో రాజకీయ విభేదాల కారణంగా జాతీయ స్థాయిలో అన్ని పార్టీలు బీజేపీని వ్యతిరేకించే కూటమి ఏర్పాటులో ముందుకు రావడం లేదు. దీంతో ఐక్యత పక్రియకు విఘాతం కలుగుతోంది. నిజానికి మోడీని దించాలను కుంటున్న నేతలు ఇప్పటికీ ఏకాభిప్రాయా నికి రాలేదు. అసలు ఆయా పార్టీల్లో ఏం జరుగుతుందో తెలియక పార్టీ శ్రేణులు తికమక పడుతున్నారు.

మొత్తంగా ప్రధాని మోడీపైన ప్రజల్లో వ్యతిరేకత లేదనడానికి లేదు. అలాగని విపక్షాలపైనా ప్రజలకు ప్రేమలేదు. కాబట్టి మోడీకన్నా బెటర్ అన్న చర్చ వస్తే తప్ప ప్రజలు ఎవరినీ నమ్మరు. ఈ విషయాన్ని విపక్షాలు గుర్తించి ముందుకు సాగితేనే సఫలం అవుతారు. నిజానికి ప్రజాస్వామ్యంలో ఎవరిని ఎవరు పడగొట్టాల్సిన పనిలేదు. ప్రజలు తలచుకుంటే ఎవరినైనా పడగొట్టి తొడగొడతారు. వారు తలచుకుంటే ఎవరినైనా కూకటివేళ్లతో పెకలించగలరు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, వాజ్‌పేయ్, ఎన్టీఆర్,చంద్రబాబు, లాంటి వారి నందరిని ప్రజలే పగడగొట్టారు. తెలంగాణ, ఎపిల్లో కెసిఆర్, జగన్‌లు జాతీయ రాజకీయాలపై కాంగ్రెస్‌తో సయోధ్యకు కలసి వస్తారా అన్నది కూడా అనుమానమే. ఈ క్రమంలో నితీశ్ చేపట్టిన ఐక్యతా యాత్ర ఎంత మేరకు సఫలం అవుతుందన్నది కూడా అనుమానమే.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

## నిరుపేద నిజాయితీ...

సుధామ, సురేష్ మంచి స్నేహితులు. సుధామ నిజాయితీ పరుడు. అతని తండ్రి తోపుడు బండి మీద వేరుశనక్కాయలు అమ్మి, ఆ డబ్బుతో కుటుంబాన్ని పోషిస్తుండేవాడు. సుధామ కూడా తండ్రికి చేతనైన సాయం చేస్తుండేవాడు. సురేష్ తండ్రి ఆ ఊళ్ళో మోతుబరి రైతు.

సురేష్ ఓ రోజు సుధామతో, " ఒరేయ్ సుధా! ఇవాళ మేమంతా తిరుపతి వెళ్తున్నాం. అమ్మా నాన్న ఐదుగంటలకు బస్టాండులో ఉంటామన్నారు. స్కూలు వదలగానే నన్ను నేరుగా అక్కడికి రమ్మన్నారు. నా బ్యాగు నీతో తీసుకెళ్ళవా ప్లీజ్ " అన్నాడు.



"సరేరా! ఈ కాస్త పనికి నువ్వింతగా చెప్పాలా? తప్పకుండా తీసుకెళ్తాను" అని సుధామ అంటుండగానే లాంగ్ బెల్ మోగింది. సురేష్ బస్టాండుకు, సుధామ ఇంటికి బయల్దేరారు. సురేష్ బస్టాండ్ కు వెళ్ళిన కొద్దిసేపటికే తిరుపతి వెళ్ళే బస్సు వచ్చింది.

బస్సెక్కాక ఓ పిల్లవాడి దగ్గర రెండు మంచినీళ్ళ ప్యాకెట్లు తీసుకున్నాడు. ఈలోగా బస్సు కదిలింది.

"ఏవండీ బస్సు కదిలింది. పైసలివ్వండి 'అంటూ ఆ కుర్రాడు బస్సు వెంట పరుగెత్తాడు. సురేష్ నవ్వుతూ చేతులు బయటకు పెట్టి " టాటా..బై బై..సీ యూ.." అంటూ కిటికీ అద్దం మూసేశాడు. రెండు రూపాయలు మిగిల్చుకున్నందు కు సంబర పడ్డాడు. బస్సు చాలా దూరం ప్రయాణించింది.

సురేష్ కు తన జామెట్రీ బాక్స్ లో దాచిన వంద రూపాయిల నోటు గుర్తుకొచ్చింది. ఆ మధ్య వాళ్ళ మామయ్య ఇంటికొచ్చినప్పుడు జేబుఖర్చులకు పనికొస్తాయని అది ఇచ్చి వెళ్ళాడు. డబ్బులు తీసుకోకుండానే బ్యాగ్ ను సుధామకు ఇచ్చాడు. తాను తిరిగొచ్చేలోపు సుధామ ఆ డబ్బుల్ని ఖర్చుచేస్తాడేమోనని భయపడ్డాడు. అడిగితే బుకాయిస్తాడనుకున్నాడు. తన పుస్తకాలను చించి వేరు శనక్కాయల్ని పొట్లాలు కట్టడానికి వాడతాడేమోనని శంకించాడు.

'నిరుపేదలకు నిజాయితీగా ఉండడం చేతకాదని' ఒకసారి వాళ్ళనాన్న ఎవరితోనో అన్న మాటలు గుర్తొచ్చాయి. సురేష్ ఆలోచనలన్నీ ఆ డబ్బు చుట్టూనే తిరిగాయి. తిరుపతిలో గడిపిన రెండు రోజులూ రెండు యుగాల్లా గడిచాయి. ఉళ్ళోకి రాగానే నేరుగా స్నేహితుడి ఇంటికెళ్ళాడు.

" సుధామా!... ఒరే సుధా!" అని బిగ్గరగా అరిచాడు. "ఎవరూ... ఓహో సురేషా ! లోపలికి రా సురేష్. ఇలా కూర్చో. ప్రయాణం బాగా జరిగిందా..." అంటూ అక్కడే వున్న కుర్చీని చూపించాడు సుధామ.

"నీ మర్యాదలన్నీ తరువాత. ముందు నా స్కూల్ బ్యాగ్ నాకిచ్చెయ్." కోపంగా అన్నాడు సురేష్.

అకారణంగా సురేష్ ఎందుకు కోపగించుకుంటున్నాడో సుధామకు అర్థంకాలేదు. లోపలికి వెళ్ళి బ్యాగ్ తెచ్చిచ్చాడు. గబగబా జామెట్రీ బాక్స్ బయటకు తీసి చూశాడు సురేష్. వందరూపాయిల నోటు ఎలా దాచింది అలాగే ఉంది. తరువాత ఒక్కొక్క పుస్తకం బయటకు తీశాడు. పుస్తకాలకు అందమైన అట్టలు వేసి ఉండటం గమనించాడు.

"అన్నీ భద్రంగా ఉన్నాయా సురేష్? కొన్ని అట్టలు లేని పుస్తకాలకు నేనే అట్టలు వేశాను. నీ డబ్బులు కూడా జాగ్రత్త చేశాను" అన్నాడు సుధామ.

సుధామ ముందు సురేష్ మరుగుజ్జులా ముడుచుకు పోయాడు. స్నేహితుడి నిజాయితీని మనసులోనే మెచ్చుకున్నాడు. నిరుపేదలకు నిజాయితీగా ఉండడం చేతకాదన్న తండ్రి మాటలోని డొల్లతనాన్ని గ్రహించాడు. బస్టాండులో మంచి నీళ్ళ ప్యాకెట్లు అమ్మే పిల్లనాడి పట్ల వ్యవహరించిన తన ప్రవర్తనకు సిగ్గు పడ్డాడు.

– డా.పోతగాని సత్యనారాయణ,
ఖమ్మం, 9441083763

## విలక్షణ వ్యక్తిత్వం... ఎం ఎస్ ఆర్ కే సొంతం...

### ఏప్రిల్ 26.. ఎం.సత్యనారాయణ రావు ప్రథమ వర్ధంతి

విచిత్ర మనస్తత్వం....నిక్కచ్చిగా వ్యవహరించే నైజం. కుండలు బద్దలు కొట్టినట్లు మాట్లాడే ముక్కుసూటి తనం, నిండైన అమాయకత్వం, మచ్చలేని రాజకీయ జీవితం... వెరసి ఎం.సత్యనారాయణ రావు వ్యక్తిత్వం. మాచినేని సత్యనారాయణ రావు అంటే వెంటనే స్ఫురణకు రాక పోవచ్చు. ఎం ఎస్ ఆర్ అంటే తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు.

కరీంనగర్ జిల్లాలోని రామడుగు మండలం వెదిర గ్రామంలో ఎంఎస్ఆర్ జనవరి 14, 1934న జన్మించారు. విద్యార్థి దశ నుండే తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై స్పందించే వారు. హైదరాబాద్ లో వి.వి. కళాశాలలో చదువు తున్నపుడు తన గొంతు వినిపించే వారు. 1969 తొలి తెలంగాణ ఉద్యమంలో ఆయన చెన్నారెడ్డి లాంటి నాయకులతో కలిసి చురుకుగా పాల్గన్నారు. 1971లో తెలంగాణ ప్రజా సమితి ఎంపీగా ఎంఎస్ఆర్ గెలుపొందారు. అనంతరం మరో రెండు పర్యాయాలు కాంగ్రెస్ ఎంపీగా గెలిచారు. 14 ఏళ్ల పాటు ఎంపీగా



కొనసాగారు. 1980 నుండి 1983 వరకు ఏఐసిసి ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఆయన పార్టీ వ్యవహారాల్లో ఇందిరా గాంధీతో సన్నిహితంగా ఉన్నారు.

1990–94 వరకు ఆర్టీసీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2000 నుంచి 2004 వరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎంఎస్ఆర్ పనిచేశారు. 2004–07 వరకు దివంగత నేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి మంత్రివర్గంలో దేవాదాయ, క్రీడ, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రిగా పనిచేశారు. 2007 తర్వాత ఆర్టీసీ చైర్మన్‌గా ఎం.సత్యనారాయణ రావు తిరిగి సేవలందించారు. 77–79 లోక సభ సభ్యుడుగా, హౌస్ కమిటీ బాధ్యునిగా ఆస్ట్రేలియా మరియు ఇతర దేశాలకు పార్లమెంటరీ ప్రతినిధి సభ్యునిగా వెళ్లారు.

ఇందిరాగాంధీతో పాటు నెహ్రూ కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా ఆయనకు పేరుంది.

చాలా సందర్భాల్లో ఆయన హైకమాండ్‌కి ఎదురు తిరిగేవారు కూడా. ఆయన ఎప్పుడు ఎలా స్పందిస్తారో అని హైకమాండ్ ఒక్కోసారి ఆందోళన చెందేది.

తన పర భేదం లేకుండా వ్యాఖ్యానాలు చేసేవారు. అవి అప్పుడప్పుడు సంచలనాలుగా మారేవి. రాజకీయాలు వేడెక్కేవి. అలా ముఖ్యమంత్రిగా వైఎస్ ఉన్న సమయంలో సహచర మంత్రిగా 2006 లో, టిఆర్ఎస్ చీఫ్ కెసిఆర్ ను సవాలు విసిరి కరీంనగర్ లోక్ సభ ఉప ఎన్నికకు కారణమై, కేసిఆర్ గెలుపుకు బాధ్యులుగా, రాజీనామా చేశారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడిగా ఎంఎస్ఆర్ విసిరిన సవాలుకు ప్రతిస్పందనగా కెసిఆర్ 2006 లో తెలంగాణకు ఎంపి పదవికి రాజీనామా చేశారు. తెలంగాణ వాదిగా, ఎంపీగా, మంత్రిగా ఎమ్మెస్సార్ ప్రత్యేక శైలి కనబరిచారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్సీలు రాజీనామాలు చేసిన నేపథ్యంలో ఆయన తన పదవికి రాజీనామా చేశారు.

కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం కొనసాగిన ఆయన అందరికీ పరిచయమే. ముఖ్యంగా ఢిల్లీ పెద్దలతో ఆయన బాగా సత్సంబంధాలు కొనసాగించేవారు. చాలా వ్యవహారాల్లో ఢిల్లీ పెద్దలు ఆయన అభిప్రాయాల్ని లెక్కలోకి తీసుకునేవారు. నాగర్జున సాగర్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం సమయంలో రావు అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను కలిశారు. తెలంగాణ రాజకీయాలపై చర్చించారు. తెలంగాణను ఆంధ్రప్రదేశ్‌తో విలీనం చేయడాన్ని ఆయన వ్యతిరేకించారు. జహర్‌లాల్ నెహ్రూతో నిజామా బాద్‌ను సందర్శించినప్పుడు ఆయన తన భావాలను వ్యక్తం చేసినట్లు చెప్పేవారు. రాజశేఖర రెడ్డి మరణం తర్వాత... ఉమ్మడి రాష్ట్రం... ఆంధ్రప్రదేశ్, తెలంగాణగా విభజించిన తర్వాత... ఆయన క్రియాశీల రాజకీయాలకు దూరం అయ్యారు.

ఇందిరా గాంధీ తో సన్నిహితంగా మెలిగిన ఆయన... రాజకీయాలు బహు దూరంగా పైలెట్ గా ఉన్న రాజీవ్ గాంధీని, ఇందిర కోరిక మేరకు తానే రాజీవ్ ను మెప్పించి ఒప్పించి రాజకీయాల్లోకి తెచ్చానని చెపుతుండే వారు. పలు రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా ఉన్న సమయంలో ఒక సందర్భంలో ఉత్తర ప్రదేశ్ వెళ్ళినపుడు, నాటి యు. పి. కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ దయాళ్ శర్మ, తనకోసం గంటల కొద్దీ వేచి ఉండి, స్వాగతం పలికి, దండ వేసిన అపూర్వ సంఘటనను గుర్తు చేసుకునే వారు.

రాష్ట్ర రాజకీయాలలో చెరగని ముద్ర వేసుకున్న ఎం.ఎస్. ఆర్.కు కరోనా సోకి, తీవ్రత అధికం కావడంతో, హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించించబడి, చికిత్స పొందుతూ, గత సంవత్సరం ఏప్రిల్ 26న తుదిశ్వాస విడిచారు. తెలంగాణ వాదిగా, ఎంపీగా, ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా, ఆర్టీసీ చైర్మన్‌గా ఎమ్మెస్సార్ ప్రత్యేక శైలి కనబరిచి, రాజకీయాల్లో ముక్కుసూటి మనిషిగా పేరొందిన ఎం ఎస్ ఆర్ మఱతితో తెలంగాణ ఒక నిబద్ధత కలిగిన రాజకీయ నాయకున్ని కోల్పోయింది.



–ఆర్కె సంగనభట్ల
9440595494

## ఖజానాను తోడేస్తున్న ఉచిత పథకాలు

ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వడంపై దేశ వ్యాప్తంగా అన్ని స్థాయిలలో చర్చ జరగాల్సి ఉంది. జగన్ తన చేతికి ఎముక లేదన్నట్లుగా చేస్తున్న పందేరాల వల్ల ఖజానా వట్టిపోయింది. ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టమని అధికారును సిఎం జగన్ పదేపదే పురమాయిస్తున్నారు. హామీలు ఇచ్చిన నేతలు





అధికారంలోకి వచ్చాక డబ్బులను పందేరం చేస్తూ అభివృద్ధిని కుంటుపడేస్తు న్నారు. దాదాపుగగా అన్ని రాష్ట్రాల్లో ఉచిత డబ్బు పంపిణీ అన్నది ఓ నినాదంగా మారింది. ఎపిలో జగన్ చేస్తున్న డబ్బుల పందురం బహుశా దేశంలో ఎక్కడా ఉండదేమో. అధికారం కోసం రాజకీయ పక్షాలు బాధ్యతారహితంగా హామీలు గుప్పిస్తున్నాయి. రాష్ట్రాల్లో ఉచిత హామీలుకాని, ఆచరణ సాధ్యం కాని వాగ్దానాలు అనేకం చేస్తున్నా వాటిని పట్టించుకోవడం లేదు. ప్రస్తుత రాజకీయాలతో పాటు, ఇతర వ్యవస్థలలో వేళ్లూనుకుంటున్న కులం, మతం, ప్రాంతీయ తత్వాలు దేశానికి చాలా ప్రమాద కరమని గుర్తించడం లేదు. కులం, డబ్బు, మతం, నేర స్వభావాలకు పెద్దపీట వేస్తున్నారు.ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసే కన్నా అసాధ్యం అని నేతలు లేదా పాలకులు చెప్పలేక పోతున్నారు. నాయకులంతా నిర్దిష్టంగా చెప్పగలిగి ఉండాలి. అలాగే ఏ స్కీములు వృధా అయినవో వివ రించాలి. అలాకాకుండా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న నేపథ్యంలో వాటిని గొప్పగా ప్రకటించుకోవడం సరికాదు. దీంతో ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశం ఉంటుంది. రైతు రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించడం ఏటా జరుగుతోంది. దీనిపై గగతంలోనే ఆర్‌బిఐ ఓ మారు హెచ్చరించింది. వందల కొద్ది హామీలు ఇచ్చినప్పుడు వాటిని అమలు చేయగలమా లేదా అని అధికారంలోకి వచ్చివారు ఆలోచించడం లేదు. పార్టీతో తమకు ఏమి సంబంధం అని తప్పించుకోవచ్చు. కాని ఎన్నికల్లో ప్రచారం చేసిన విషయాన్ని ప్రజలు మర్చిపోరు అన్నది గుర్తించాలి. ఎపికి ప్రత్యేక హోదాపై ఇచ్చిన హామీ ఆచరణ సాధ్యం కాలేదు. దానిని కప్పిపుచ్చుకునేందుకు బిజెపి నానా తంటాలు పడింది. అది సాధ్యమైనదే అయితే కేంద్రం ఎందుకు ఇవ్వడం లేదన్నది ఆలోచన చేయాలి. తెలంగాణలో దళితులకు పదిలక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. నిజానికి ఇది సాధ్యమయ్యేది కాదు. ఇలా చేయడం వల్ల ఖజానాపై భారం పడుతుంది. దీనిపై కెసిఆర్ ఆలోచన చేయడం లేదు. అలాగని వారిని పక్కన పెట్టాలని కాదు..వారికి ఉద్యోగ, ఉపాధి కోసం ఆలోచన చేయాలి. కులం,మతం, చూడవద్దు, ప్రాంతం, పార్టీ అని చూడకుండా కార్యక్రమాలను మాత్రం ముందుకు తీసుకుని వెళ్లాలి. ఆయా సంక్షేమ పథకాలను గుదిబండగా కాకుండా అబివృద్ధికి ఆనవాళ్లుగా చేయాలి. ఒకప్పుడు ఎన్.టి.ఆర్. రెండు రూపాయలకే కిలో బియ్యం ఇస్తానంటే అప్పటి ఇతర రాజకీయ పక్షాలు ఆయనను తీవ్రంగా విమర్శించాయి. అవే పార్టీలు దానిని కిలో రూపాయికే బియ్యంగా మార్చాయి. ఇది ప్రజలపై ఎంతటి భారాన్నిమోపు తుందో పాలకులు గమనించడం లేదు. ఇలాంటి పథకాలనుఏ పక్న పెట్టాలి. డబ్బుల పందురాన్ని పక్కన పెట్టి అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేయాలి. వనరులును ఉపయోగించి సంపద సృష్టించాలి. అప్పుడే దేశం బాగుపడగలదని సిపిఐ నేత రామకృష్ణ అన్నారు. ఉచిత పథకాలతో ప్రజల జీవన ప్రమాణా లను దెబ్బతీయవద్దన్నారు.

# మాతృభాషల్లో పరీక్షలు!

ఒక దేశం, ఒక భాష సిద్ధాంతాన్ని అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్న భారతీయ జనతా పార్టీ పాలనలో విద్యార్థులు తమ మాతృభాషల్లో లేదా స్థానిక భాషల్లో పరీక్షలు రాయడానికి అనుమతించడం విశేషమే. దేశంలోని అన్ని భాషల ప్రాధాన్యతను తగ్గిస్తూ అందరి పైనా హిందీని రుద్దాలనే యోచన గట్టిగా కలిగిన కమలనాథులకు ప్రాంతీయ భాషల మీద మక్కువ కలగడం ఆశ్చర్యకరమూ, ఆనందదాయకం కూడా. ఆంగ్ల మాధ్యమంలో చదివే వారు సహా విద్యార్థులందరూ పరీక్షలను సొంత భాషల్లో రాయడానికి అవకాశమివ్వాలని బుధవారం నాడు విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమిషన్ (యుజిసి) దేశంలోని యూనివర్శిటీలన్నింటినీ కోరింది. స్థానిక భాషల్లోకి అనువాదాలను ప్రోత్సహించాలని కూడా సూచించింది. బోధన, నేర్చుకోడం, మూల్యాంకనం స్థానిక భాషల్లో చేపడితే అయా కోర్సుల్లో విద్యార్థుల చేరిక క్రమక్రమంగా పెరిగి కృతార్థత కూడా మెరుగుపడుతుందని యుజిసి చైర్మన్ ప్రొఫెసర్ జగదీశ్ కుమార్ దేశంలోని విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్లందరికీ రాసిన లేఖలో పేర్కొన్నారు. విద్యలో దేశ భాషలను క్రమం తప్పకుండా వినియోగించడం నూతన విద్యా విధానం 2020 లక్ష్యమని ఆయన వివరించారు. అయితే ఇది ఆచరణలో ఎంత వరకు సాధ్యమవుతుంది అనేది సమగ్రంగా పరిశీలించవలసిన కోణం. దేశంలో రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో చేర్చిన గుర్తింపు పొందిన 22 భాషలున్నాయి. అదే సమయంలో అసంఖ్యాక మాతృభాషలున్నాయి.

దేశంలోని వివిధ పాఠశాలల్లో 47 భాషలను బోధనా భాషలుగా వినియోగిస్తున్నారని 2017లో జరిపిన ఒక అధ్యయనం తెలియజేస్తున్నది. నూతన జాతీయ విద్యా విధానంలో పేర్కొన్నట్టు తొలి బాల్యం నుంచే పిల్లలకు వారి మాతృభాషలో నేర్పడం వల్ల వారు నేర్చుకోడంలో నాణ్యత పెరుగుతుందని, విద్యార్థులు పాఠశాలల్లో చేరడం మెరుగుపడుతుందని, అలాగే పరీక్షల్లో తప్పడం కూడా తగ్గుతుందని ఇండియా స్పెండ్ అనే సంస్థ ప్రపంచమంతటా జరిపిన ఒక అధ్యయనం నిగ్గు తేల్చినట్టు సమాచారం. అయితే దీనిని సాధించాలంటే దేశంలో ప్రస్తుత మున్న విద్యా వ్యవస్థ సరిపోదని, కొత్త పుస్తకాలు, సరికొత్త ఉపాధ్యాయ శిక్షణ అవసరమని అందుకోసం అపారంగా నిధులు ఖర్చు చేయాల్సి వుంటుందని నిపుణులు భావిస్తున్నారు. దేశంలో బహు భాషలు వుండడం వల్ల, అలాగే యాసలు కూడా అసంఖ్యాకం కావడం వల్ల ఈ బోధన ఆచరణలో కష్టతరమవుతుందని



అభిప్రాయపడుతున్నారు.

సొంత భాషల్లో నేర్చుకోడమనేది ఇప్పటికే అనేక చోట్ల అమల్లో వుంది. ఆంగ్లం బదులుగా మాతృభాషలను బోధనా మాధ్యమాలను చేసిన చోట అనేక కారణాల వల్ల విద్యార్థుల అధ్యయన నాణ్యత దెబ్బతిన్నదనే అభిప్రాయం నెలకొన్నది. వారు చదువులు ముగించుకొన్న అనంతరం ఉద్యోగాల వేటలో పోటీని తట్టుకోలేకపోతున్నారనే నిర్ధారణకు వస్తున్న సందర్భాలు లేకపోలేదు. దేశంలో బోధనా మాధ్యమాలతో నిమిత్తం లేకుండా బోధన అనేదే అవసరమైనంత నాణ్యతను ఇప్పటికీ సంతరించుకోలేదు. స్థానిక, ప్రాంతీయ, మాతృభాషనైనా సవ్యంగా రాయగల, పలకగల నైపుణ్యం విద్యార్థుల్లో చోటు చేసుకోడం లేదు. బోధించే ఉపాధ్యాయులకు చేతకాకపోడం కూడా ఇందుకొక కారణం. అలాగే పాఠ్య గ్రంథాలను ఆయా వయసుల వారి స్థాయిని బట్టి కాకుండా ఉన్నత ఆదర్శాలను సాధించడమే లక్ష్యంగా రూపొందిస్తున్నారనే అభిప్రాయం ఏర్పడుతున్నది. అందువల్ల విద్యార్థులు ముఖ్యంగా అణగారిన కుటుంబ నేపథ్యం నుంచి వస్తున్న మెజారిటీ విద్యార్థులు ఆ పాఠ్య గ్రంథాలను చదవలేక వాటి ఆధారంగా రూపొందించే ప్రశ్న పత్రాలకు సమాధానాలు చెప్పలేక దెబ్బ తింటున్నారు, న్యూనతకు గురి అవుతున్నారు. ఆంగ్ల మాధ్యమంలో బాగా చదువుకొనే విద్యార్థులు మాతృభాషలో పరీక్షలు రాయడానికి ఎంత వరకు ఇష్టపడతారు అనేది కూడా కీలకమైన ప్రశ్నే.

ఇక అనువాదాలది అతి పెద్ద సమస్య. ఆంగ్లంలో వుండే పాఠ్యగ్రంథాలను నిర్దుష్టంగా స్థానిక లేదా మాతృభాషల్లోకి అనువదించడం అనుకున్నంత సులువు కాదు. అనువాదం సవ్యంగా లేకపోతే విద్యార్థులు అసలు విషయాన్ని గ్రహించలేక తీవ్రంగా నష్టపోతారు. వారి భవిష్యత్తు నాశనమైపోతుంది. స్థానిక లేదా మాతృభాషల్లో పరీక్షలు రాసే అవకాశం ఇవ్వడం మొత్తం విద్యార్థి లోకానికి ఆహ్లాదం కలిగిస్తుంది.

కాని నిజంగానే సొంత భాషల్లో జవాబు పత్రం రాయాల్సి వచ్చేటప్పటికి వారు ఎంత వరకు విజయవంతమవుతారో చెప్పలేము. మూల్యాంకనం చేసేటప్పుడు సొంత భాషల్లో సమాధానం రాసే వారి పట్ల ప్రత్యేకాభిమానం చూపించడం జరగదు. విద్యార్థులను చదువులకు ప్రోత్సహించడం కోసం ఇటువంటి ఏర్పాట్లు చేసినందు వల్ల ప్రయోజనాలు పాక్షికంగానే సిద్ధిస్తాయి గాని, పరిపూర్ణ ఫలితాలు లభించవు. అందుచేత నాణ్యమైన పాఠ్యగ్రంథాలు, సమర్థులైన ఉపాధ్యాయులు, సర్వసమగ్రమైన ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం మీద ముందుగా దృష్టి పెట్టవలసిన అవసరం వుంది.

# బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఆదిశంకరాచార్యులు రామానుజాచార్యుల జయంతి వేడుకలు

**జగిత్యాల ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):** ద్వైత అద్వైత సిద్ధాంత ప్రబోధకులైన భగవత్ రామానుజాచార్యులు, ఆదిశంకరులజయంతి వేడుకలు అఖిల బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల బ్రాహ్మణ వీధి హరిహరాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వార్ల చిత్రపటాలకు పంచామృతాభిషేకము, నిర్వహించి అష్టోత్తర నామాలు పఠించి, మంగళహారతి, మంత్రపుష్పం నిర్వహించి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు తోపాటు ఆశీర్వచనం చేశారు. వైదిక క్రతువు కంజర్ల అనంత ఆచార్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ ప్రాశస్త్యాన్ని వివరిస్తూ నాస్తికత్వం ప్రబలిన రోజుల్లో ప్రజలను ఆస్తికత వైపు మళ్ళించడం కోసం నాస్తిక మతాల వారితో చర్చలు నిర్వహించి వారిని ఓడించి అద్వైత మతాన్ని స్థాపించిన అపర శంకరులు ఆది శంకర భగవత్పాదులు అదేవిధంగా అట్టడుగు వర్గాల్లో ఆధ్యాత్మికతను పెంపొందించిన భగవత్ రామానుజులు సాక్షాత్తు నారాయణుని స్వరూపం అని వారి బోధనలు



ఆచంద్రార్కం జన బాహుళ్యములో ఉండి సనాతన ధర్మ మనుగడకు ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.









## ఘనంగా కొనసాగుతున్న శివపురాణ ప్రవచనం

**జగిత్యాల ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):** స్థానిక శుభమస్తు గార్డెన్ లో విషు శర్మ చే అద్భుతంగా జరుగుతున్న, శివపురాణం ప్రవచనం, మంగళవారం రెండవ రోజు, విశేష సంఖ్యలో భక్తులతో శుభమస్తు గార్డెన్ కిటకిటలాడింది . విశు శర్మ శివపురాల్లోని పరమశివుడు కుబేరుని మైత్రి , సతి జననము, గుణనిధి వృత్తాంతము తదితర అనేక ఘట్టాలను కళ్లకు కట్టినట్టు చెబుతుంటే శ్రోతలు మంత్రముగ్ధులయి వినడం కనిపించింది. మహిళలు శ్రీ లలితా సహస్రనామ పారాయణం, సౌందర్యలహరి, శివ సహస్రనామ పారాయణం, గావించారు. ఈనాటి కార్యక్రమంలో నిర్వాహకులుఊ టు రీ అశోక్ బాబు ,రమాదేవి, మరియు సామాజిక కార్యకర్త తవు టు రాంచంద్రం, గంప రజిని, పాత రాధ, నార్ల రజిని, మార రాజేశం, పల్లేర్ల కిషన్, అర్వ పల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో వివాహితకు వేదించిన యువకుడి గొంతు కోసి హత్య

### బండరాయితో మోది చంపేసిన కుటుంబసభ్యులు

**మంచిర్యాల ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):** పెళ్లయిన అమ్మాయిని ప్రేమిస్తున్నానని వేధిస్తున్న యువకుడిని ఓ కుటుంబం నడిరోడ్డుపై దారుణంగా హత్య చేసింది. బైక్‌పై వెళ్తున్న అతన్ని అడ్డగించిన వివాహిత కుటుంబీకులు కత్తితో గొంతుకోశారు. తమ కోపం చల్లారేదాక పక్కనే ఉన్న పెద్ద బండరాయితో తలపై కొట్టి చంపారు. బైక్‌పై వెళ్తున్న అతన్ని అడ్డగించిన వివాహిత కుటుంబీకులు కత్తితో గొంతుకోశారు. తమ కోపం చల్లారేదాక పక్కనే ఉన్న పెద్ద బండరాయితో తలపై కొట్టి చంపారు. వివాహిత తల్లిదండ్రులు, సోదరి, సోదరుడు కలిసి ఈ దారుణానికి తెగబడ్డారు. ఈ భయానక ఘటన మంచిర్యాల జిల్లాలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది.

వివరాల్లోకి వెళ్తే.. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలో ఇందారం గ్రామానికి చెందిన పెద్దపల్లి కనకయ్య %ు% పద్మ దంపతులకు ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. వీళ్ల పెద్ద కుమార్తె శతిని మహేశ్ (24) అనే యువకుడు కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. ఈ విషయం తెలిసి శతికి నస్పూర్ గ్రామానికి చెందిన యువకుడితో గతేడాది వివాహం జరిపించారు. పెళ్లయినపన్పటికీ మహేశ్ వేధింపులు మానలేదు. వేధించడమే కాకుండా పెళ్లికి ముందు శతితో సన్నిహితంగా ఉన్న వీడియోలను సోషల్‌మీడియాలో బహిర్గతం చేశాడు. ఆ వీడియోలు వైరల్ కావడంతో మనస్తాపం చెందిన శతి భర్త.. ఆమెకు ఆరు నెలల క్రితం విడాకులు ఇచ్చారు. అనంతరం ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పట్నుంచి మహేశ్‌తో శతి కుటుంబానికి



గొడవలు జరుగుతూనే ఉన్నాయి.

మహేశ్ వేధిస్తున్నాడని జైపూర్ పోలీస్ స్టేషన్‌లో సైతం శతి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ మహేశ్ తన తీరు మార్చుకోలేదు. భర్త చనిపోయిన తర్వాత పుట్టింట్లోనే ఉంటున్న శతికి తరచూ కాల్స్, మెసేజ్ చేస్తూ వేధించాడు. అతని టార్చర్ భరించలేని శతి.. కుటుంబసభ్యుల ముందు బాధపడింది. తమ బిడ్డ జీవితంతో ఆడుకుంటున్నాడని మహేశ్‌పై కోపంతో రగిలిపోయారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం బైక్‌లో పెట్రోల్ కొట్టించుకుని తమ ఇంటి ముందు నుంచి వెళ్తున్న సమయంలో మహేశ్‌ను అడ్డగించారు. శతి తల్లిదండ్రులు, ఆమె



సోదరుడు, సోదరి మహేశ్‌పై మూకుమ్మడిగా దాడి చేశారు. ముందుగా కత్తితో అతని గొంతు కోశారు. అనంతరం పక్కనే ఉన్న బండరాయితో తలపై కొట్టి కొట్టి దారుణంగా చంపేశారు. నడిరోడ్డుపై ఇంత జరుగుతున్నా చుట్టుపక్కల వాళ్లు వీడియోలు తీసుకుంటూ ఉండిపోయారే తప్ప.. ఎవరూ అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. పైగా ఈ తతంగం మొత్తాన్ని వీడియోలు తీశారు. ఈ వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. హత్య అనంతరం నిందితులు వెళ్లి పోలీసుల ముందు లంగిపోయారు. కాగా ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. ఏసీపీ నరేందర్, సీఐ రాజు ఘటనాస్థలిని సందర్శించారు.

# ఉత్సాహంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

### దేశ రాజకీయాల ఆవశ్యకత కోసమే బీఆర్ఎస్
### అందుకే కేసీఆర్ దేశ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు
### ప్లీనరీలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్25,(ప్రజా మంటలు):** పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ మినీ ప్లీనరీలు నిర్వహిస్తున్నది. తొలిసారి అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిలో పార్టీ ప్రతినిధుల సభలను నిర్వహిస్తున్నది. ప్రతి నియోజకవర్గంలో మూడు వేల నుంచి 3,500 మంది కార్యకర్తలు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ ప్లీనరిలో మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీలు, మేయర్లు, చైర్మన్లు ఇతర ముఖ్య నేతలు సహా దాదాపు మూడు వేలకుపైగా ప్రతినిధులు హాజరయ్యారు. సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఎన్నికల దిశగా పార్టీ శ్రేణులను ఎలా కార్యోన్ముఖులను చేయాలి, స్వరాష్ట్ర సాధన తర్వాత తెలంగాణ సాధించిన విజయ పరంపర, రాష్ట్రానికి బీజేపీ ప్రభుత్వం చేస్తున్న మోసం తదితర అంశాలపై చర్చించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, సిద్దిపేట జిల్లాలో ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పాల్గొని పార్టీశ్రేణులకు దిశా నిర్దేశర చేశారు. కరీంనగర్ జిల్లాలో మంత్రి గంగుల కమలాకర్, వరంగల్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి బీఆర్ఎస్ ప్లీనరీని ప్రారంభించారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజక వర్గం ప్లీనరి సమావేశం వేల్పూర్ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ ప్లీనరీకి రాష్ట్ర రోడ్లు భవనాల మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు కె.ఆర్ సురేష్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మధు శేఖర్,కోటపాటి నర్సింహనాయుడు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆవిర్భవించిన టీఆర్ఎస్ ఇప్పుడు దేశ రాజకీయాల ఆవశ్యకత కోసం బీఆర్ఎస్‌గా మారింది మండలి చైర్మన్‌గా గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న చట్టవ్యతిరేకమైన చర్యలకు చరమగీతం పాడాలని సీఎం కేసీఆర్ దేశ రాజకీయాల్లోకి అడుగుపెట్టారని చెప్పారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశవ్యాప్తమవ్వాలని ప్రజలు కోరుతున్నారని చెప్పారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభకు గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మట్లాడుతూ.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా. చేవెళ్ల సభలో ముస్లింల రిజర్వేషన్లు తొలగిస్తాం అనడం రాజ్యాంగానికి విరుద్ధమన్నారు. ముస్లిం ప్రజలు భారతదేశ పౌరులు కాదా అని ప్రశ్నించారు. వారి అభివృద్ధికి కృషిచేయాల్సిన బాధ్యత కేంద్రానికి లేదా అని నిలదీశారు. ుాష్ట్రంలో బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులకు రాష్ట్ర అభివృద్ధిపై యావలేదని, కేవలం అధికారంలోకి రావాలి, దోచుకొని తినాలి అనేదే వారి కుట్ర విమర్శించారు. తెలంగాణ ప్రజలు మతతత్వ పార్టీని ఎప్పటికీ విశ్వసించరని స్పష్టంచేశారు. బీజేపీ తెలంగాణలో ఉనికిలోనే లేదని, వాళ్లు పగటి వేశగాళ్లు మాత్రమేనని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని, కష్టాల్లో ఉన్న ఆ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు ఆగడం లేదన్నారు. సీఎం నేనంటే నేనని డజన్ల కొద్దీ మంది కొట్టుకుచస్తున్నారని వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీ రామ రక్ష అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి అడ్డంకిగా మారిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# ఔరంగాబాద్ సభతో బిజెపిలో వణుకు

### ప్రజలు తెలంగాణ మోడలు కోరుతున్నారు: మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

**నిజామాబాద్,ఏప్రిల్25,(ప్రజా మంటలు):** ఔరంగాబాద్ బిఆర్ఎస్ సభతో బిజెపికి వణుకు పుడుతోందని మతంరి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. తాము అనుకున్న దానికన్నా బ్రహ్మాండమైన స్పందన వచ్చిందని అన్నారు. ఇలాంటి సభలు మరిన్ని జరుపుతామని, మోడీని ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు. కెసిఆర్ పాలన, మోడీ పాలనపై ప్రజల్లో చర్చ జరగాలన్నదే తమ లక్ష్యమని మంత్రి వేముల అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్తు చట్టంలో సంస్కరణలు తేవాలంటూ రాష్ట్రాల మెడలపై కత్తి పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందిస్తోందని మంత్రి అన్నారు. అందుకు ఏటా రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. భాజపా ఎవరికీ ఏమీ ఇవ్వడం లేదని, పైగా ఇచ్చే దాంట్లోనే కోతలు పెడుతోందన్నారు. గ్యాస్ రాయితీ తగ్గించి.. ఎరువులు, యూరియా ధరలు పెంచిందన్నారు. భాజపా సోషల్ మీడియా తప్పుడు ప్రచారాన్ని సమష్టిగా తిప్పికొట్టాలన్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సహా నాయకులు భారాసపై ఏడుస్తున్నారన్నారు. బిజెపి అధికారంలో ఉన్న ఏ రాష్ట్రమూ బాగుపడ్డ దాఖలాలు లేవన్నారు. మన రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మీటర్లు పెట్టేందుకు అంగీకరించకపోవడంతో ఎఫ్ఆర్‌బీఎం (ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్) కింద రాష్ట్రానికి రూ.5 వేల కోట్లు కోత వేశారని చెప్పారు.



## అదుపుతప్పి గొయ్యిలో పడ్డ కారు

**కొడిమ్యాల ఏప్రిల్ 25 (ప్రజా మంటలు) :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో ఓ కారు గొయ్యిలో పడిపోయింది కొడిమ్యాల మండల కేంద్రం నుండి నాచుపల్లి వెళ్లే దారిలో నూతన బ్రిడ్జ్ నిర్మాణం కొరకు తీస్తున్న అతి పెద్ద గొయ్యి( పునాది) లో పడిపోయింది. కొడిమ్యాలకు చెందిన కారు నాచుపల్లి నుండి స్వగ్రామానికి వస్తున్న క్రమంలో భారీ వర్షం కురుస్తుంది. బ్రిడ్జి నిర్మాణం వద్దకు రాగానే బాగా చీకటిగా ఉండడం, పైగా వర్షం పడుతూ ఉండటంతో దారి సరిగా కనిపించక పక్కనున్న దారిలో వెళ్తుండగా అదుపుతప్పి గోతిలో కారు వెల్లకిలా పడిపోయింది. గోతిలో పడిపోయిన వ్యక్తి అరుస్తూ ఉండడంతో దారిన వెళ్తున్న వాహనదారులు గమనించి, కారు డ్రైవర్ను క్షేమంగా బయటకు తీశారు. స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. హుటాహుటిన చికిత్స నిమిత్తం కారు డ్రైవర్ని ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**మల్యాల ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):** ఇటీవల నటరాజ్ బట్టల దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం జరుగగా వారి కుటుంబం సభ్యులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చొప్పదండి ఇంచార్జీ మేడిపెల్లి సత్యం పరామర్శించారు.

షాక్ సర్కిట్ ద్వారా జరిగినట్లు, సుమారు 20 లక్షల మేర నష్టం వాటిలినట్లు



దుకాణం యజమాని తాటిపాముల మోహన్ తెలియజేశారు. ఫైర్ ఇంజన్ సమయానికి రాకపోవడం తో అధికగా అస్తి నష్టం జరిగిందన్నారు. ఆనంతరం విలేకరు సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ... అగ్ని ప్రమాదం జరిగి రెండు రోజులు అయినా తాసిల్దారు, పోలీసులు ఎస్ఐ, సిఐ రాకపోవడంతో తీవ్రంగా మండిపడ్డారు. తాసిల్దారు, సిఐ, జిల్లా ఎస్పీ భాస్కర్ తో ఫోన్ ద్వారా వివరించారు. వెంటనే స్పందించిన మల్యాల ఎస్ఐ, మల్యాల తహసిల్దార్ అగ్ని ప్రమాదం స్థలానికి వచ్చి కుటుంబ సభ్యులను అడిగి వివరాలు తెలుసుకొని పరిశీలించారు.వారివెంట మాజీ ఎంపిపి.దారం ఆదిరెడ్డి.కాంగ్రెస్ నాయకులు.ముత్యంపేట.మాజీ సర్పంచ్ భత్తిని శ్రీనివాస్. కంచర్ల లక్ష్మణాచారి ముత్యపు శంకర్. లక్ష్మారెడ్డి. దూస వెంకన్న. గాజుల రాముల పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లాను గోదావరితో తడపాలి

### సీతారామ ప్రాజెక్ట్‌తో తమ కల నెరవేరనుంది
### ఆత్మీయ సమ్మేళనంలో మాజీమంత్రి తుమ్మల

**భద్రాద్రి కొత్తగూడెం,ఏప్రిల్25,(ప్రజా మంటలు):** గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడమే రాజకీయాల్లో తన చివరి కోరిక అని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మణుగూరు బీఆర్ఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీతారామ ప్రాజెక్ట్‌తో తమ కల నెరవేరనుందన్నారు. జాతీయ రహదారులతో గోదావరి పరివాహక ప్రాంతంలో రూపు రేఖలు మారనున్నాయని తెలిపారు. సాగునీటి ప్రాజెక్ట్ లు, జాతీయ రహదారులు మిషన్, భగీరథ మిషన్ కాకతీయతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రగతి బాటలో ఉందన్నారు. కేసీఅర్ నాయకత్వంలో తెలంగాణ ఎలా అభివృద్ధి చెందిందో యావత్ దేశం ఆ పాలన కోసం ఎదురు చూస్తున్నారని కొనియాడారు. మళ్లీ పినపాకలో రేగా కాంతారావును గెలిపించాలని బీఆర్ఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



## మరోమారు బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### ప్లీనరీలో పార్టీ శ్రేణులకు మంత్రి గంగుల కమలకార్ పిలుపు

**కరీంనగర్,ఏప్రిల్25,(ప్రజా మంటలు):** భావితరాల బాగు కోసం బీఆర్ఎస్‌కు మరోసారి అండగా నిలవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి గంగుల కమలాకర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్వయం పాలనలో ప్రజల జీవన



ప్రమాణాలు పెంచామని, నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్‌కు ధీటుగా నాణ్యమైన విద్యను అందించేందుకు పెద్ద ఎత్తున గురుకులాలు ఏర్పాటు చేశామని వివరించారు. వ్యవసాయ సంక్షేమ పథకాలతో తెలంగాణలో భూమి పెరుగకున్నా భూమికి బరువయ్యే పంటలుపండుతున్నాయని వెల్లడించారు. మంగళవారం కరీంనగర్ రేకుర్తి రాజశ్రీ గార్డెన్ లో బీఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించి, అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమైక్య పాలనలో ఇక్కడి బొగ్గు, నీరు,నిధులు, నియామకాలు దోచుకుని తెలంగాణను అన్ని రంగాల్లో అన్యాయానికి గురిచేశారని అన్నారు. ప్రజలకు ప్రజాస్వామ్యం పై నమ్మకం పోయే సమయంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. తెలంగాణ రాకముందు, వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో వచ్చిన మార్పును ప్రజలు గమనించేలా చైతన్యం చేయాలని సూచించారు. గొప్ప గొప్ప పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. రాబోయే ఎన్నికల్లో 90కి పైగా సీట్లు సాధించి వరుసగా 3వ సారి అధికారంలోకి వస్తామని ధీమాను వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అత్యధిక రోజులు సీఎంగా ఉన్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. పార్టీని మనం కాపాడుకుంటే పార్టీ మనను కాపాడుతుందన్నారు. ఢిల్లీ పార్టీలు అధికారంలోకి వస్తే తెలంగాణ ఆగమవుతుందని పేర్కొన్నారు. కరీంనగర్ ను హైదరాబాద్ తర్వాత రెండవ గొప్ప నగరంగా తీర్చిదిద్దడమే తన బాధ్యతని హామీ ఇచ్చారు.ప్లీనరీలో మేయర్ సునీల్ రావు, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూపరాణి హరిశంకర్,ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## వడగళ్ళ వానతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### పంట నష్ట పరిహారం ఇవ్వాలి

**కోరుట్ల టౌన్ ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** అకాల వర్షాలు, ఈదురు గాలులతో చేతికి వచ్చిన పంట నీట మునిగి నష్టాలు ఊబీలో కోరుకుపోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని కోరుట్ల ఆర్ డీవో కు వినతి పత్రం సమర్పించారు. బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం పండించిన పంట చేతికి అందినట్టే అంది నేల పాలయ్యిందని ముఖ్యంగా వరి, మామిడి, జామ, నువ్వులు



మరియు కూరగాయల పంటలు వడగళ్ళతో దెబ్బతిన్నాయని ప్రభుత్వానికి అనేక మార్లు బీజేపీ పార్టీ తరపున వినతి పత్రాలు ఇచ్చినా తూ తూ మంత్రంగా నివేదికలు ఇచ్చి చేయి దులుపుకున్నారని దుయ్యబట్టారు. జగిత్యాల జిల్లా లో 40 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వెంటనే నష్ట పోయిన రైతులకు పరిహారం చెల్లించాలని అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఫసలు భీమా యోజన పతకాన్ని అమలు చేయాలని తడిసిన దాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలు సందర్శించిన కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు

**జనగామ ఏప్రిల్ 25 (ప్రజామంటలు):**జనగామ మండలం వెంకిర్యాల గ్రామంలో నిన్న సాయంత్రం కురిసిన వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిన్న సాయంత్రం కురిసిన వడగండ్ల వాన కు దెబ్బతిన్న పంటలు, చనిపోయిన పశువుల వివరాలను సేకరించడం జరుగుతుందని అందు కోసం ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామన్నారు. అనంతరం



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని తేమశాతం సరిచూసి టోకెన్లు ఇవ్వాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నర్మేట మండలం హన్నంతపురం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చి రైతులకు ఇబ్బంది లేకుండా కేంద్రాన్ని నిర్వహించాలని మళ్లీ వడగళ్ల వాన వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్ ఇన్చార్జి ఆర్డీవో మన్సూరి, పశు వైద్య అధికారి డాక్టర్.మనోహర్, డిసిఎస్ఓ ఎం.రోజారాణి, డిఎంసివిల్ సప్లై సంధ్యారాణి, జనగామ తాసిల్దార్ రవీందర్ సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.


## రామకృష్ణ డిగ్రీ, పిజి కళాశాల వీడ్కోలు కార్యక్రమం

**జగిత్యాల ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** స్థానిక రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల కు చెందిన బిఎస్సి తృతీయ సంవత్సర విద్యార్థులు కళాశాల ఆడిటోరియంలో వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ మూడు సంవత్సరాల డిగ్రీ అనుభవాలను స్నేహితులతో పంచుకున్నారు. విద్యార్థులంతా ఒకే రకమైన టీషర్ట్స్ ధరించి వాటిపై తమ గురువుల, స్నేహితుల ఆటోగ్రాఫ్ తీసుకు న్నారు. సాం స్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ.... దేశంలో కులము, మతము ప్రాతిపాదికగా లేకుండా ఉండే ఏకైక దేవాలయం కళాశాల అని, విద్యార్థులంతా భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్, పీ.జీ. కళాశాల ప్రిన్సిపల్ వెంకట రమేష్, అధ్యాపకులు మల్లేశం, మనీషా, శ్రీనివాస్, రఘునాథ్ , శ్రవణ్, యమున, మానస పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ రమణకు గేయ కవిత బుక్ అందజేత


**జగిత్యాల ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ కు గేయ కవిత సంపుటి పుస్తకాన్ని జగిత్యాలకు చెందిన రచయిత కొప్పుల వెంకటరమణ అందించారు. మంగళవారం జగిత్యాలలోని ఎమ్మెల్సీ రమణ ఇంటికి వెళ్లిన వెంకటరమణ తాను రచించిన "మొగులు" గేయ కవితల సంపుటిని విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు ప్రభాకర్ రావు, తెరాస నాయకులు గంగారెడ్డి తో కలిసి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రమణ రచయిత, విశ్రాంత ప్రాధానోపాధ్యా యులు వెంకటరమణను అభినందించారు.



## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మంత్రి కొప్పుల ఈశ్వర్

**ధర్మపురి ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామ శివారు లో ఈరోజు కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్ గారు సాయంత్రం పరిశీలించారు. రైతుల విజ్ఞప్తితో స్వయంగా ధాన్యం ఆరబోసిన ప్రాంతానికి చేరుకొని రైతులతో మాట్లాడారు, ప్రభుత్వం తరుపున ధాన్యం విక్రయించేందుకు చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా అనుకున్న దానికన్నా అధిక మొత్తం లో ధాన్యం సాగు అయ్యిందని మంత్రి చెప్పారు. అంతే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నదాతలకు అండగా ఉంటున్నారని చెప్పారు. గతంలోను కేంద్రం ధాన్యం కొనుగోలుకు ముందుకు రాకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసిందని మంత్రి రైతులకు గుర్తు చేశారు.





సోమవారం రాత్రి అకాల వర్షం, ఈదురు గాలులు, పిడుగులు పడటంతో జనగామ మండలం పెంబర్తి గ్రామ రైతు గుండ మల్లయ్య కు చెందిన దున్నపోతు మృతి. మంగళవారం ఉదయం వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చూసే సరికి 40 వేల విలువ గల దున్నపోతు మృతి. ప్రభుత్వం ఆదుకోవాలని మల్లయ్య విజ్ఞప్తి.

## రేషన్ డీలర్ల సంక్షేమ సంఘాల జేఏసీ భారీ ర్యాలీ

- **జూన్ 5 లోపున కనీస గౌరవ వేతనం ప్రకటించకుంటే నిరవదిక సమ్మె**

**హనుమకొండ ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** జిల్లా వ్యాప్తంగా వ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్లు జూన్ 5 లోపున కనీస గౌరవ వేతనం ప్రకటించ కుంటే నిరవదిక సమ్మెకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వైస్ చైర్మన్ బత్తుల రమేశ్ బాబు ఆధ్వర్యంలో జె.ఎ.సి. ఈరోజు వరంగల్ ఉమ్మడి రేషన్ డీలర్ల ర్యాలీ కె.యు.సి. మొదటి గేట్ నుండి ఎ.జి.ఆర్. గార్డెన్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎ.జి.ఆర్. గార్డెన్స్ లో సమావేశం అయి వారి 21 డిమాండ్లతో కూడిన సమస్యలను మీడియా







ప్రతినిధులకు విడుదల చేశారు. జూన్ 5, 2023 వరకు తీర్చని పక్షంలో నిరవధిక సమ్మెకు వెళ్ళాలని నిర్ణయించారు. అతి తక్కువ కమీషన్తో బ్రతకలేక వదిలి వెళ్ళలేక అధిక వడ్డీలకు లోబడి రేషన్ షాపులను నడుపుతున్నామని, ఆరోగ్య భద్రత లేక, పని భద్రత లేక లేబర్ యాక్టు చెందక, దిగుమతి చార్జీలు సైతం మేము చెల్లిస్తున్నాము. ఎం.ఎల్.సి. పాయింట్ల నుండి వచ్చే ప్రతి బస్తాకు 1 కేజీ నుండి 3 కేజీల బియ్యం తూకంలో తక్కువగా వస్తున్నందున నిర్వహణ భారం మోయలేక మా బాధలు బయటకు చెప్పుకోలేక, మనోవేదనకు గురవుతున్నామ ని ఆవేదన వ్యక్తంచేశారు. ఇది తట్టుకోలేక కొందరు రేషన్ డీలర్లు చనిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయ ని ఈ సందర్భంగా వారు వెల్లడించారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు, పౌర సరఫరాల మంత్రి గంగుకమలాకర్ కి సివిల్ సప్లయి చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ని కోరుచూ వినతిపత్రం ఇదివరకే అందజేసినట్లు తెలిపారు. రేషన్ డీలర్ల డీలర్లు ప్రధానంగా.. రేషన్ డీలర్లకు కనీస గౌరవ వేతనం 30వేల రూపాయలు చెల్లించాలని, పట్టణ ప్రాంతంలోని రేషన్ డీలర్లకు 35 వేల నుండి 40 వేల రూపాయలు చెల్లించాలని, మూడు నెలల నుండి కమీషన్ రావటం లేదని వెంటనే 3 నెలల కమీషన్ వెంటనే ఇప్పించగలర ని ఈ సందర్భంగా వారు తెలిపారు. మరియూ 3, 4 కిలోల బియ్యం తక్కువగా వుంటే విజిలెన్స్ శాఖ 6/ఎ కేసులు నమోదు చేస్తున్నారని ఆవేదనవ్యక్తంచేశారు. 6/ఎ కేసులు చేయవద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు . ఎందుకనగా రాష్ట్రంలో ప్రతి డీలర్కు 3, 4 కిలోల బియ్యం గోదాం నుండి తక్కువగా వస్తున్నాయని, లేదా తూకంతో బియ్యం పంపగలరని అధికారులకు ఆదేశాలు ఇవ్వగలర ని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్ కు అందజేసినట్లు రేషన్ డీలర్ల జేఏసీ తెలిపింది. ఈ కార్యక్రమంలో జె.ఎ.సి. నాయకులు నాయకోటి రాజు, దొమ్మటి రవీందర్ మల్లికార్జున్ గౌడ్. సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డిమల్లు హనుమండ్లు మరియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంభం యాదగిరి మహబూబాబాద్, డి. కిరణ్ జనగామ, దారావత్ మోహన్ నాయక్ వరంగల్, జన్ను రవి ములుగు, గడ్డం రాధాకృష్ణ. భుపాలపల్లి మరియు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలగాని మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు పోతరాజు రమేష్, బత్తుల మహేష్, విజయపాల్ కోశాధికారి టి. సమ్మయ్యమహేశ్వరం గౌరిశంకర్. ఎ. వెంకటేశ్వర్లు, శ్రీను, సతీష్, ఉమ్మడి జిల్లా అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు మరియు ఉమ్మడి జిల్లా మొత్తం రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- **మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి**

**జనగామ ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** జనగామ మండలం వడ్లకొండ, గానుపహాడ్ వెంకిర్యాల, అడవికేశవపురం గ్రామంలో అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులను కలిసి రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి రాస్తారోకో పాల్గొన్నారు. అనంతరం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.... నిన్న మొన్న కురిసిన వడగళ్ళ వానకు కొన్ని వేల ఎకరాలలో చేతికొచ్చిన వరి పంట, మామిడి తోటలు నేల పాలయ్యిందని, ఆరు గాలం కష్టపడి పండించిన పంట నాశనమవుతుంటే రక్షించుకోలేక రైతులు విలవిలలాడుతున్నారని అన్నారు. వడగళ్ల వర్షానికి రేపో మాపో చేతికి వచ్చిన వరి పంట కోతలు మొదలు పెడుదామనుకున్న దశలో రైతుల పాలిట వడగళ్ళ వర్షం శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి అన్నదాతను పగభట్టిందేమో అనే దిగులు రైతులను పట్టి పీడిస్తుంది. వడగల్ల వర్షానికి వడ్లు నేల రాలి తీవ్రంగా పంట నష్టం జరిగిందని తెలిపారు. అధికారులు సర్వేలు అంటూ కాలక్షేపం చేయకుండా వారి వద్ద ఇప్పటికే పంటల వివరాలు ఉంటాయని, వాటి ఆధారంగా వేగంగా నష్టపోయిన పంటల వివరాలను అధికారులు వెంటనే గుర్తించి ఎకరానికి 50,000 రూపాయలు నష్టపరిహారం అందించాలని కోరారు. వెంకిర్యాల గ్రామంలో ఇరుగు రాములు, కీర్తి శ్రీను కు చెందిన గొర్లు పిడుగుపాటుకు 10 గొర్లు చనిపోవడంతో పశుసంవర్ధక శాఖ జెడి మనోహర్ రావు ఏడి నరసింహా మండల డాక్టర్ సతీష్ సందర్శించడానికి రావడంతో అధికారులతో మాట్లాడి



చనిపోయిన గొర్లకు త్వరగా నష్టపరిహారం వచ్చే విధంగా చూడాలని కోరిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వడ్లకొండ పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, జిల్లెల్ల సిద్దారెడ్డి, కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షుడు మోటే శ్రీనివాస్, జాయ మల్లేష్, లింగాల నర్సిరెడ్డి, దాసరి శేఖర్, బొట్ల నర్సింగ రావు, నాగంపల్లి శ్రీనివాస్, రాగుల శ్రీనివాస్ రెడ్డి, అర్షద్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పే ప్రభుత్వానికి రైతుల కన్నీటి ఘోష కనబడడం లేదా?


**జనగామ ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** ఆరుకాలం కష్టం చేసి చెమటోడ్చి అపో సప్పో తీసుకొచ్చి పంట పండిస్తే, అది చేతికొచ్చే సమయానికే అకాల వర్షం, వడగండ్ల వానలు పంటను బుగ్గిపాలు చేసి రైతులను దిక్కుతోచని దీనస్థితికి నెట్టిందని, పంట చేతికొచ్చిన తర్వాత అప్పులు కట్టుకుందామని అనుకున్న రైతులను మరింత ఆవేదనకు గురి చేసిందని, దీనితో దుఃఖంతో రైతులు ఆందోళనకు గురవుతుంటే, రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పే ఈ ప్రభుత్వానికి రైతు కన్నీటి ఘోష కనబడడం లేదా ..? అని ఎమ్మార్పీఎస్ జనగామ మండల కన్వీనర్ పాలమాకుల శ్రవణ్ కుమార్ మాదిగ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పాలమాకుల రమేష్ మాదిగ, ఎం.ఎస్.ఎఫ్ నాయకులు పాలమాకుల సంతోష్ మాదిగ, రైతులు గంపల యాదయ్య, పద్మ, రామయ్య, కొత్తపల్లి కమలాకర్ తదితరులతో కలిసి పంటలను పరిశీలించిన అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పాలమాకుల శ్రవణ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ... పంటలను కోల్పోయి రైతుల బాధలు వర్ణనతీతంగా ఉన్నాయని, పెట్టుబడికి డబ్బులు లేక బంగారాన్ని భార్య మెడలో ఉన్న పుస్తెల తాడును సైతం కుదువబెట్టి పంటనే నమ్ముకొని జీవిస్తే ఈఅకాల వర్షాలు రైతుల బ్రతుకుల్లో మన్నుకొట్టిందని అన్నారు. రైతుల



ఆక్రందనను ప్రభుత్వం పట్టించుకొని అకాల వర్షం, వడగండ్లతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.ఎఫ్ నాయకులు గంపల రాజు, భీముడు యాదవ్, అరవింద్, గంపల కుమార్, గంపల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించేలా సహకరించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి అతిథి అధ్యాపకుల వినతి

**జగిత్యాల ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** 6 నెలల నుండి వేతనాలు చెల్లించడంలేదని, ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు వచ్చి, వేతనాలు చెల్లించేలా కృషి చేయాలని జిల్లా ప్రభుత్వ కళాశాలల అతిథి అధ్యాపకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కోరారు. ఈ మేరకు మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి అతిథి అధ్యాపకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. అతిథి అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి ,సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కళాశాల విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్ తో జీవన్ రెడ్డి ఫోన్ లో మాట్లాడారు. వేతన బకాయిల చెల్లింపు జాప్యంతో అతిథి అధ్యాపకులు పడుతున్న కష్టాలను వివరించారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... కాంట్రాక్ట్ అధ్యాపకులతో సమానంగా విద్యార్థులకు బోధనా సేవలు అందిస్తున్నా, వేతనాల చెల్లింపులో నిర్లక్ష్యము తగదన్నారు. అతిథి అధ్యాపకులకు ఫిక్స్ వేతనం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం అతిథి అధ్యాపకులకు



చెల్లించాల్సిన వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో జగిత్యాల జిల్లా అతిథి అధ్యాపకుల సంఘం నాయకులు ఈ. రమేష్, ఎం. ప్రవీణ్ కుమార్ ఉన్నారు.



వేసవికాలం దృష్ట్యా చీటకోడూర్ డ్యాం, ఫిల్టర్ బెడ్‌ను చైర్పర్సన్ పోకల జమున, కమిషనర్ రజిత, డి.ఈ.ఈ. ల ఏ.ఈ. లతో కలిసి పరిశీలిన. డ్యామ్‌లో ఉన్న నీటి నిల్వను ఫిల్టర్ బెడ్ లోని నాణ్యతను పరిశీలించడం. ఎండాకాలం దృష్ట్యా డ్యాం నీటి నిల్వ త్వరగా తగ్గుతున్నందున ప్రజలు నీటిని పొదుపుగా వాడాలని, నీటి వినియోగం జరిగిన వెంటనే కుళాయిలను కట్టివేయాలని ప్రజలకు విజ్ఞప్తి.

## మేడే గోడ పత్రిక ఆవిష్కరణ

**జనగామ ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ వెల్ఫేర్ అసోసియేషన్ జనగామ పట్టణ ప్రధాన కార్యదర్శి బూడిద ప్రశాంత్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు జేరిపోతుల కుమార్. మేడే గోడ పత్రిక ఆవిష్కరణ.



పట్టణ ఉపాధ్యక్షులు ఎండి అంజాద్ ఎండి ఫయాజ్, అధ్యక్ష కార్యదర్శులు నామాల నరసింహ గౌడ్, ఎండి ఉస్మాన్, లింగాల గణపురం మండలం అధ్యక్ష కార్యదర్శులు నల్ల మల్లయ్య, బస్వానిని విఠల్, ఉపాధ్యక్షులు కొల్లూరు మల్లయ్య మోటిక తిరుపతి ,ఆకుల పరశురాం, తుడి యాదగిరి, కానుగంటి బాల నర్సయ్య, పూర్మ చంద్రయ్య, తాటిపాముల రాంబాబు, మేన ఆంజనేయులు, బండి జగన్ పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న టిఆర్ఎస్ శ్రేణులు

### బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గొల్లపల్లి ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ స్థానిక శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా పార్టీ జెండాలను ఆవిష్కరించి సంబరాలు



జరుపుకున్నారు. అనంతరం ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన పార్టీ ప్లీనరీకి వివిధ వాహనాల్లో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు పార్టీ ప్లీనరికి మండలం నలుమూలల నుంచి పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లినట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు.



బీఆర్ఎస్ పార్టీ ప్లీనరీని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ చంద్రశేఖర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, సీనియర్ నాయకులు జితేందర్ రావు మరియు బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో ఆన్యువల్ డే సెలబ్రేషన్స్

**సారంగాపూర్ ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** సారంగాపూర్ మండలం రేచపల్లి సెక్టర్లో రాచపల్లి లచ్చా నాయక్ తాండ, రంగ పేట అంగన్వాడి కేంద్రాల్లో మంగళవారం ఆన్యువల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గ్రామ సర్పంచ్ అజ్మీరా శ్రీలత, గ్రామ



కార్యదర్శి శారద, ఐసిడిఎస్ సూపర్ వైజర్ శైలజ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే ఆట పాట కథలు, నృత్యాలతో ఆహుతులను అలరింపాజేశారు. అనంతరం అతిథులు, సూపర్ వైజర్ శైలజ మాట్లాడుతూ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని మాత్రమే పిల్లల కు అందించాలి అని అన్నారు.ప్రతి ఒక్కరు ఇంటి వద్ద కిచెన్ గార్డెన్ పెట్టు కొని ఆకు కూరలు ,కూరగాయలు చెట్లను పెంచడం ద్వారా మనకు మంచి న్యూట్రీషన్లు కలిగిన ఆహారాన్ని అందిస్తాం అని సూచించారు. పూర్వ ప్రాథమిక విద్య పై అవగాహన కల్పించారు. నైపుణ్యత కలిగిన విద్యార్థిని విద్యార్థులకు గ్రేడుల వారీగా అసైన్మెంట్ పాత్రలు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సుజాత, స్వప్న, జమున, శ్యామల, తిరుపతమ్మ, ఆయాలు, తల్లులు, కిషోర్ బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీలో మరోసారి గంజాయి కలకలం

**పేషంట్ అటెండెంట్ వద్ద గంజాయి పొట్లం పట్టివేత**

**పోలీసులకు అప్పగించిన సెక్యూరిటీ సిబ్బంది**

**సికింద్రాబాద్, ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో మరోసారి గంజాయి కలకలం రేగింది. గాంధీ ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డు లోకి వెళ్ళేందుకు







మంగళవారం మద్యాహ్నం మహ్మద్ సలీం అలీ అనే యువకుడు ప్రయత్నించగా, సెక్యూరిటీ అడ్డుకొని వెనక్కి పంపారు. సలీం వద్ద గుప్పుమని వాసన వస్తుండటంతో అనుమానించిన జీడీఎక్స్ సెక్యూరిటీ సిబ్బంది అతడిని చెక్ చేయగా ప్యాంట్ జేబులో గంజాయి పోట్లం బయట పడింది. వెంటనే చిలకలగూడ పోలీసులకు పోన్ చేసిన సెక్యూరిటీ సిబ్బంది సలీమ్ ను వారికి అప్పగించారు. వెస్ట్ బెంగాల్ కు చెందిన మహ్మద్ సలీమ్ బతుకుదెరువు కు సిటీకి వచ్చి లింగంపెల్లిలో ఉంటున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఇటీవల వరసగా గాంధీ ఆసుపత్రిలో గంజాయితో యువకులు పట్టుబడటం ఇది నాలుగో ఘటన. అసలు వీరు గంజాయిని గాంధీ ఆసుపత్రిలోకి ఎందుకు తీసుకువస్తున్నారు. ఎవరి కోసం తెస్తున్నారు అన్న అంశంపై పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరపాలని పలువురు కోరుతున్నారు.

# ప్లాట్లను చట్టబద్ధం చేసుకోండి

**మున్సిపల్ చైర్ పర్సన్ గోలి శ్రీనివాస్**

**జగిత్యాల ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** ఎల్ఆర్ఎస్–2020 దరఖాస్తులకు అనుమతిప్లాట్లను చట్టబద్ధం చేసుకోండి. జగిత్యాల మున్సిపాలిటీ – ఎల్ఆర్ఎస్ –2020 దరఖాస్తులను, రూ. 1,000 చెల్లించి, దరఖాస్తు చేసుకున్నవారి కోసం



పురపాలక సంఘ కార్యాలయము, జగిత్యాల, జిల్లా: జగిత్యాల

తేది: 25-04-2023

పత్రిక ప్రకటన

ఎల్ఆర్ఎస్-2020 దరఖాస్తులకు అనుమతి

ప్లాట్లను చట్టబద్ధం చేసుకోండి

జగిత్యాల మున్సిపాలిటీ - ఎల్ఆర్ఎస్ -2020 దరఖాస్తులను, రూ.1,000 చెల్లించి, దరఖాస్తు చేసుకున్నవారి కోసం రాష్ట్ర ప్రభుత్వం చక్కటి అవకాశం కల్పించిందని, స్థలాల ను రెగ్యులరైజ్ చేసుకోనుటకై రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని మున్సిపల్ చైర్ పర్సన్ గోలి శ్రీనివాస్ గారు తెలిపారు. కార్యాలయంలో కమిషనర్ డా.బి.నరేష్ గారు టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లేఅవుట్ల క్రమబద్ధీకరణ కోసం మూడేళ్ల కిందట 8,011 దరఖాస్తుదారులు రూ.వెయ్యి చెల్లించి దరఖాస్తు చేసుకున్నారని, వీరంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీరికి అప్పటి మార్కెట్ విలువ ప్రకారమే ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తుదారులు లైసెన్స్ సర్వేయర్ల సహకారం తీసుకొని పూర్తి స్థాయిలో క్రింద పేర్కొన్న ధృవీకరణ పత్రాలతో తమ అర్జీలను సమర్పిస్తూ తెలియజేసినచో పెండింగ్ లో ఉన్న 8,011 దరఖాస్తులను పూర్తిస్థాయిలో క్రమబద్ధీకరిస్తారు. సందేహాల నివృత్తి కొరకు మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ గారి సలహా మేరకు సహాయ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. జగిత్యాల మున్సిపాలిటి ప్రజలు ఎల్ఆర్ఎస్ సందేహాల కొరకు సెల్ నెం. 8801737414, 9154240277 ను సంప్రదించి సందేహాలను తీర్చుకోగలరు.

రాష్ట్ర ప్రభుత్వం చక్కటి అవకాశం కల్పించిందని, స్థలాల ను రెగ్యులరైజ్ చేసుకోనుటకై రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని మున్సిపల్ చైర్ పర్సన్ గోలి శ్రీనివాస్ తెలిపారు. కార్యాలయంలో కమిషనర్ డా.బి.నరేష్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.... లే అవుట్ల క్రమబద్ధీకరణ కోసం మూడేళ్ల కిందట 8,011 దరఖాస్తుదారులు రూ.వెయ్యి చెల్లించి దరఖాస్తు చేసుకున్నారని, వీరంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీరికి అప్పటి మార్కెట్ విలువ ప్రకారమే ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తుదారులు లైసెన్స్ సర్వేయర్ల సహకారం తీసుకొని పూర్తి స్థాయిలో పేర్కొన్న ధృవీకరణ పత్రాలతో తమ అర్జీలను సమర్పిస్తూ తెలియజేసినచో పెండింగ్ లో ఉన్న 8,011 దరఖాస్తులను పూర్తిస్థాయిలో క్రమబద్ధీకరిస్తారు. సందేహాల నివృత్తి కొరకు మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ సలహా మేరకు సహాయ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. జగిత్యాల మున్సిపాలిటి ప్రజలు ఎల్ఆర్ఎస్ సందేహాల కొరకు సెల్ నెం. 8801737414 ను సంప్రదించి సందేహాలను తీర్చుకోగలరు.

# శంకులపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం మంజూరీ

**సహకరించిన ఎమ్మెల్యే కు రైతుల ధన్యవాదాలు**

**జగిత్యాల ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని శంకులపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే స్థానిక వార్డు కౌన్సిలర్ తోట మల్లికార్జున్ ఆధ్వర్యంలో స్థానిక రైతులు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను విజ్ఞప్తి చేయడం జరిగింది. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే స్పందించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



గారు ప్రత్యేక శ్రద్ధ వహించి సంబంధిత అధికారులతో మాట్లాడి, ఎక్కడా లేనివిధంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయించడం జరిగింది. అయితే గతంలో జగిత్యాల సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఉన్నప్పటికీ సిబ్బంది కొరత వల్ల కొనుగోలు కేంద్రాన్ని నిర్వహించడం సాధ్యం కావడం లేదంటూ సొసైటీ అధికారులు చేతులెత్తేశారు. దీంతో ఈ ప్రాంత రైతులకు కొనుగోలు కేంద్రం లేకపోతే ఇబ్బందులు పడాల్సి వస్తుందనే ఆలోచనతో ఎమ్మెల్యే గారు ప్రత్యేక చొరవ తీసుకొని రైతుల విజ్ఞప్తి మేరకు తిరిగి మెప్మా ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసే విధంగా కృషి చేశారు. ఇందుకోసం స్థానిక కౌన్సిలర్ తోట మల్లికార్జున్ తో పాటు రైతులంతా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డులో తడిసిన వరి ధాన్యం

- కుప్పల మధ్య నిలిచిన వర్షపు నీరు
- వరుణుడి కన్నెర్ర - రైతులు విలవిల
- తడిసిన వరి ధాన్యం- నేలరాలిన మామిడి పంట
- నేలవాలిన మొక్కజొన్న- నువ్వు పంటలు
- కన్నీళ్ల పర్యంతమవుతున్న రైతులు

**గొల్లపల్లి ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలో వరుణుడు మరోసారి కన్నెర్ర చేయడంతో రైతులు విలవిలలాడుతున్నారు. ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం కురిసి చేతికంది వచ్చిన పంటలు కళ్ళెదుటే నేలపాలు కావడంతో బాధిత రైతాంగం చేష్టలూడి చూస్తున్నారు ఆరుగాలం చేమటోడ్చి సాగు చేసిన పంటలు ఆదుకుంటాయి అనుకుంటే వరుణుడి రూపంలో నేలపాలు కావడంతో కన్నీళ్లపర్యం అవుతున్నారు గొల్లపల్లి మండలంలో గత మూడు రోజులుగా వరుసగా ఈదురుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టిస్తుంది అకాల వర్షంతో అసలే దిగుబడులు లేక కూనరిల్లుతున్న మామిడి పంట నేలరాలి మామిడి రైతులను కోలుకోలేకుండా దెబ్బతీయగా వర్షం దాటికీ మొక్కజొన్న నువ్వు పంటలు నెలవాలీ రైతంగానికి దుఃఖాన్ని మిగిల్చింది ఎన్నో ఆశలతో సాగుచేసిన వారి పంట చేతికంది వచ్చిందని సంబరపడే లోపే ప్రకృతి కన్నెర్ర చేయడంతో ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం వర్షార్పణం అయీ రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చింది. గొల్లపల్లి



వ్యవసాయ మార్కెట్ యార్డుతో పాటు ఐకెపి వరి ధాన్యం కేంద్రాల్లో వర్షం నీరు వరి ధాన్యం నిల్వల మధ్య నిలిచి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుంది మామిడి, వరి ధాన్యం పెద్ద ఎత్తున వర్షం దాటికి దెబ్బతిని రైతాంగానికి తీరని నష్టాన్ని మిగిల్చి రైతాంగాన్ని దుఃఖ సాగరంలో ముంచెత్తింది ఒకవైపు ఆరుగాలం కష్టించి పండించిన వరి ,పసుపు పంటలు వర్షానికి తడిసి ముద్దవగా మరోవైపు మామిడి, నువ్వు ,మొక్కజొన్న పంటలు నేలరాలి రైతాంగానికి తీరని ఆర్థిక ఊబిలోకి నెట్టేసింది.

# వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం

- హుస్నాబాద్ నియోజకవర్గంలో బలమైన పార్టీ ఒక్క బీఆర్ఎస్ పార్టీ మాత్రమే..
- పార్టీ ప్రతి నిధుల సభలో ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

**హుస్నాబాద్ ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** మంగళ వారం హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్) శుభం గార్డెన్ లో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అధ్వర్యంలో హుస్నాబాద్ బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ.... భారత రాష్ట్ర సమితి పార్టీకి కార్యకర్తలే శ్రీరామ రక్ష అని ప్రతి నిధుల సభతో నాయకులు, కార్యకర్తల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని బలోపేతం చేస్తాయన్నారు.రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు క్షేత్ర స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి, పార్టీ శ్రేణుల్లో ఉత్తేజాన్ని నింపి మరింత చైతన్య పరిచేందుకు పార్టీ అధ్వర్యంలో ప్రతి నిధుల సభ నిర్వహించడం జరుగుతుందని వివరించారు అలాగే ఈ ప్రాంతం కరువును దృష్టిలో వుంచుకొని 8.4 టిఎంసి ల గౌరవెల్లి ప్రాజెక్టును నిర్మించింది బీఆర్ఎస్ ప్రభుత్వం . త్వరలోనే గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి నీళ్ళు నింపి హుస్నాబాద్ ప్రాంతమంతా గోదావరి జలాలతో సస్య శ్యామలం అవుతుందని ఎమ్మెల్యే శ్రీ.వొడితల సతీష్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కరెంట్ కొరత లేకుండా 14 సబ్ స్టేషన్ లను కూడా నిర్మించుకోవడం జరిగింది అని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ కు హ్యాట్రిక్ విజయం. ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకం కావాలి అని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ మరియు మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మి కాంతారావు మాట్లాడుతూ.... పోరాడి సాధించుకున్న తెలంగాణను దేశంలో అగ్రస్థానంలో నిలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాబోయే ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేయనుందని, అధికారంలోకి వస్తే ప్రజలకు ఏమి చేస్తారో చెప్పకుండా కేవలం కులం, మతం పేరిట ప్రతిపక్షాలు చౌకబారు రాజకీయాలు చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. రోజు రోజుకు శ్రుతి మించుతున్న బిజెపి దుర్మార్గాలను ఎండ గట్టి ఎక్కడి కక్కడ బీఆర్ఎస్ శ్రేణులు తిప్పి కొట్టాలి అని పిలుపునిచ్చారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ సిద్ధం కావాలని సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా నిలిపామని తెలంగాణ వచ్చిన



తరవత . కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంట్,కేసీఆర్ కిట్, కేజీ నుండి పీజీ ఉచిత విద్య, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి లాంటి పథకాల ద్వారా దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. శరవేగంగా విస్తరిస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు వొడితల ఇంద్రనీల్, హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు మరియు పాల్గొన్నారు.

# ఆరోగ్యాన్ని మించిన సంపదలేదు

- కొప్పుల స్నేహాలత

**ధర్మపురి ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** ఆరోగ్యాన్ని మించిన గొప్ప సంపద ఏదీ లేదని ఎల్ ఏం కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ కొప్పుల స్నేహాలత అన్నారు.ధర్మపురి మండలంలోని రాయపట్నం గ్రామములో ప్రాతమికొన్నత పాఠశాల ఆవరణలో ఎల్ఎం కొప్పుల సోషల్ సర్వీస్ మరియు ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన స్నేహాలత మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం కావున మంచి ఆరోగ్యాన్ని మించిన సంపదంటూ ఏదీ లేదని అన్నారు. ప్రతీ ఒక్కరు ఇలాంటి మెగా వైద్య శిబిరాల్ని ఉపయోగించుకొని రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. తద్వారా శరీరంలో ఏవైనా జబ్బులు ఉంటే మనం టెస్టుల ద్వారా ముందే తెలుసుకుంటే వ్యాధిని తొందరగా అదుపు చేసుకోవచ్చు అన్నారు. ప్రారంభం దశలో వ్యాధి నిర్ధారణ చేసుకోనిచో వ్యాధి తీవ్రత పెరిగి ప్రాణాపాయ దశకు చేరుతుందని కావున తప్పకుండా 40సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒకరు వ్యాధి నిర్ధారణ పరీక్షలు తరచూ చేయించుకుంటే మనం మన ఆరోగ్యాన్ని కాపాడుకున్నవాళ్ళం అవుతామని అన్నారు. ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్ మేనేజర్ జవహర్ కెన్నేడి మాట్లాడుతూ సమాజ సేవలో దైవత్వాన్ని దర్శించే గుణాన్ని కలిగి ఉండి ఎల్ఎం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవ చేయటం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా ఎల్ఎం కొప్పుల సోషల్ సర్వీస్ చైర్ పర్సన్ కొప్పుల స్నేహలత వివిధ సందర్భాల్లో ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకొని మానవ సేవయే మాధవ సేవగా భావిస్తూ ముందుకెళ్లడం హర్షణీయమన్నారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన ఈ వైద్య శిబిరంలో 569 మందికి ఉచిత వైద్యసేవలు అందించుట జరిగింది.ఇందులో ఎక్స్ రే 41 మందికి, ఈసీజీ 17 మందికి, రక్త పరీక్షలు 187 మందికి నిర్వహించి రిపోర్టులు అందించి ఉచితంగా మందులను ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈర్ల చిన్నక్క మొండయ్య




,ఉపసర్పంచ్ గడ్డం దేవక్క, ఎల్ఎం కొప్పుల సోషల్ సర్వీస్ కో ఆర్డినేటర్లు మామిడాలరవీందర్, స్వేచ్ఛ, బత్తుల భూమయ్య, ఆకుల సురేష్, నూతి మల్లన్న,ధర్మపురి మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అల్లమ్ దేవక్క, ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్ సిబ్బంది జవహర్ కేన్నేడి, వార్డు సభ్యులు, ఆర్ఎంపి డాక్టర్లు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లు, వాలెంటైర్స్ గడ్డం అనిల్, బిల్లకూరి అంజి, పాయిల్ల శ్రీనివాస్, బియ్యాల అజయ్, అల్లం శ్రీకాంత్, ఉపారపు సతీష్, గ్రామ పంచాయితీ సిబ్బంది, పరిసర ప్రాంత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం

**చిగురుమామిడి ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రాధమిక ఆరోగ్య కేంద్రం చిగురుమామిడి లో ర్యాలీ చేపట్టారు. ఈ స%శీ%దర్భముగా మండల వైద్యాధికారి డా. ధర్మ నాయక్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ " దోమ పుట్టకుండా - దోమ కుట్టకుండ" జాగ్రత్త తసుకోవాలన్నారు.వచ్చేది వర్షాకాలం కావున, మనం ఇప్పుడు వాడుతున్న కూజలు, రంజన్,కోబారి బొండ, ఖాళీ గ్లాసులు, సీసాలు, పూల కుండీలలో మరియు టైర్లలో నీరు నిల్వ ఉండి, వాటిలో దోమలు పెరిగే అవకాశం ఉంది. వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి అన్నారు. ఇంటి పరిసరాలలో ఖాళీ సీసాలు, కుండలు, పాత టైర్లు, కొబ్బరి బొండాలు, తాగి పడవేసిన టీ కప్పులు ఉండకుండ చూసుకోవాలి. వాటిలో వర్షపు నీరు నిల్చి డెంగ్యు దోమ పెరిగేటట్లు చేస్తాయని అవి పెరుగకుండ ఉండాలంటే వాటిని తీసివేయాలని ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కూలర్లలో నీటి నిల్వ లేకుండా చూడాలని, మరియు ప్రతి రోజు డ్రైడే గా పాటిస్తూ నీటి తొట్టెలు మరియు ట్యాంకులు శుభ్రం చేసి ఆర బెట్టి నీటిని నింపి వాడుకోవాలని తెలియజేశారు. మురికి గుంటలు నీరు నిల్వ ఉన్న చోట వాడి పడవేసిన ఆయిల్ బాల్స్ ను పడవేయాలని దానితో పాటు పైరిత్రం, అబెట్ స్ప్రే లను వాడుతూ మరియు దోమలు కుట్టకుండా నిండుగా




దోమ తెరలు వాడాలని వీటి వల్ల దోమ కుట్టకుండా అరికట్టవచ్చు నని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాదికారి డా. ధర్మ నాయక్, డా. ప్రత్యూష, డా, ఆఫ్సన, సూపర్వైజర్ హాజిబబా, ఫార్మసిస్ట్ రామేశం, స్టాఫ్ నర్స్ భారతీ, గాయత్రి, ధనలక్ష్మి, కవిత, మమత, జ్యోతి, శైలజ, స్వాతి, మాలతి, స్వరూప రాణి, రజిత మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగం పట్ల గౌరవం ఉంటే సిఎం అసెంబ్లీలో తీర్మానం చేయాలి

**డా. జేరిపోతుల పరశురామ్**

**జనగామ ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పూర్తి ప్రదాత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి



లేఖ రాయాలని తమ ఎంపీలు పార్లమెంట్లో మాట్లాడాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు ని కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ డిమాండ్ చేశారు. మంగళవారం జనగామ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద 139వ జ్ఞానమాల, జ్ఞాన దర్శనం చేసుకొని అంబేద్కర్ కి పూల మాల వేసి ఈ సందర్భంగా డాక్టర్ జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ.... తెలంగాణ సచివాలయానికి డా. బి. ఆర్ అంబేద్కర్ పేరు పెట్టారు అభినందనీయమని ఏప్రిల్ 30న సచివాలయం ఆరాధిస్తున్నారు కదా ఆ సభలో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ యస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుగుల నర్సింహులు, కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి నాయకులు తిప్పారపు ప్రసాద్, తాళ్లపెల్లి ఎల్లేష్, యం.డి. ఉస్మాన్, గడిపే రాజు, కన్నారపు శివశంకర్, వంగపల్లి శ్రీకాంత్, కొన్నె పరమేశ్ పాల్గొన్నారు.

# దేశంలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

**జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత**

**జగిత్యాల ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ పద్మనాయక కళ్యాణ మండపం లో బిఆర్ఎస్ పార్టీ ప్లీనరీ కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండా ఎగురవేసి బిఆర్ఎస్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించిన జెడ్పీ ఛైర్మెన్ దావ వసంత. దావ వసంత మాట్లాడుతూ....కేసిఆర్ కంటి వెలుగు



కేంద్రాల్లో ప్రతి పక్షాలకు కంటి పరీక్షలు చేయటం ద్వారా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కనబడుతుందని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ముఖ్య మంత్రి కృషి చేస్తున్నారు. దేశంలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం. తెలంగాణ రాష్ట్రంలో 50 శాతం రిజర్వేషన్ లను ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బీడీ కార్మికులకు పెన్షన్. ఆడ బిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి,కేసిఆర్ కిట్,బతుకమ్మ చీర, షి టీమ్స్ ఏర్పాటు. జగిత్యాల నియోజకవర్గం లో 10300 మందికి కళ్యాణ లక్ష్మి ద్వారా లబ్ది పొందారని అన్నారు. ఆడబిడ్డలకు మేన మామ, పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి ఆరోగ్య లక్ష్మి పథకంలో భాగంగా పోషక ఆహారం అందిస్తున్న ఘనత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వానిది. గ్యాస్, పాల ఉత్పత్తుల ధరల పెంపు ద్వారా ఆడబిడ్డలకు కేంద్రం అన్యాయం చేసిందని అన్నారు. రాష్ట్రం కుల మతాల చిచ్చు పెట్టాలని బిజెపి నాయకులు చూస్తున్నారు అని, అధికారమే లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ , ఎమ్మెల్సీ ఎల్ రమణ, పోలీస్ హౌసింగ్ సొసైటీ ఛైర్మెన్ కోలేటి దామోదర్, మాజీ మంత్రి రాజేశం గౌడ్, సీనియర్ నాయకులు జితేందర్ రావు, రమణ రావు, మున్సిపల్ ఛైర్మెన్ లు గోలి శ్రీనివాస్, మోర హనుమండ్లు, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్సార్ ని కలిసిన కొత్త ధాంరాజ్ పల్లి గ్రామ సేవా సమితి సభ్యులు

**మల్లాపూర్ ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** సిఎస్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ చెన్నమనేని శ్రీనివాసరావును హైదరాబాద్ లోని తన నివాసంలో కొత్త ధాంరాజ్ పల్లి గ్రామ సేవా సమితి సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న చెన్నమనేని శ్రీనివాసరావును పరామర్శించి ఆరోగ్య పరిస్థితి లను తెలుసుకున్నారు. చెన్నమనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ చాలా దూరం నుండి మీరు రావడం, సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. గ్రామ పరిస్థితులను, రైతాంగ



సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సేవా సమితి సభ్యులతో కలిసి తన నివాసంలో భోజనం చేశారు. గ్రామ అభివృద్ధిలో తన వంతు పాత్ర తప్పకుండా ఉంటుందని గ్రామ పెద్దలకు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కొత్త దాం రాజు పల్లి గ్రామ సేవా సమితి సభ్యులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఎల్కతుర్తి ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ 22 ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఘనంగా నిర్వహించారు. హుస్నాబాద్ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్



ఆదేశాల మేరకు ఎల్కతుర్తి మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో జెండా ఎగరవేసి బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ లోని శుభం గార్డెన్ లో జరిగె పార్టీ ప్రతినిధుల సభకు తరలి వెళ్లారు ఈ సమావేశానికి మండల ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఎల్కతుర్తి మండల సోషల్ మీడియా ప్రెసిడెంట్ గుండేటి సతీష్, యూత్ సభ్యులు, అభిమానులు తరలి వెళ్లారు.

## హుస్సేన్ నగర్ మజీద్ ప్రహరీ గోడ నిర్మాణానికై రూ. 3 లక్షల నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**మల్లాపూర్ ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామంలోని మజీద్ ప్రహరీ గోడ నిర్మాణం కొరకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ కోటా నుండి 3 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుప్రీం కోర్టు న్యాయవాది



కొమిరెడ్డి కరంచంద్ తెలిపారు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు . ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మజీద్ ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించిన 3 లక్షల రూపాయల నిధుల మంజూరు ప్రోసిడింగ్ కాపీలను మంగళవారం నాడు కోరుట్ల నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరం చంద్ చేతుల మీదుగా మజీద్ కమిటీ అధ్యక్షుడు హుస్సేన్ కి అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొమిరెడ్డి విజయ్ ఆజాద్ , జగిత్యాల జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి సత్యం రెడ్డి, కిషన్ సెల్లు ఉపాధ్యక్షుడు అంబటీ హనుమండ్లు టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి , మెట్ పల్లి మైనార్టీ నాయకులు మహమ్మద్ షాకీర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కటుకం గంగారెడ్డి, తెలు లక్ష్మి, తెలు నరేష్, వాకిటి శేఖర్ రెడ్డి, తోట సంతోష్, లింగంపెల్లి పేద్దులు, కటుకం వెంకట్ రెడ్డి, సురకంటి రవి, అబ్దుల్ కలాం, మౌలానా, విజయేందర్ రెడ్డి , పల్లికొండ ప్రవీణ్ , పెంట ప్రణయ్ తేజ, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్ట్

**కోరుట్ల టౌన్ ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణను ముందస్తు అరెస్ట్ చేశారు. సందర్భంగా చదల సత్యనారాయణ మాట్లాడుతూ.... వైఎస్ఆర్ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల పై ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన నిరుద్యోగ దీక్ష ఆగదని వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిలను ప్రభుత్వం పోలీసులచే హౌస్ అరెస్టులు చేయడం ఒక ప్రతిపక్ష నాయకురాలిని టీఎస్పీఎస్ మీద మాట్లాడనీయక పోవడం పాదయాత్ర పర్మిషన్ రద్దు చేయడం జిహెచ్ఎంసి



పరిధిలోని సభలోకి పర్మిషన్ ఇవ్వకపోవడం నిరుద్యోగ దీక్ష కొరకై ఇందిరా పార్క్ లో శాంతియుతంగా దీక్ష చేస్తామంటే పర్మిషన్ హైకోర్టు నుండి ఆర్డర్ తెచ్చుకుంటే ఏదో తప్పుడు కేసు బనాయించి జైలుకుతోస్తారు ఆఖరికి తన సొంత పనులపై బయటకు వెళ్లిన వెళ్లకుండా హౌస్ అరెస్ట్ చేయడం ఇంట్ల నుండి బయటకు వెళ్ళనీయకపోవడం తన వ్యక్తిగత స్వేచ్చను భంగపరుస్తూ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలను నాయకులను పోకుండా అడ్డుకోవడం ఏమన్నా మాట్లాడితే అరెస్టు చేసి వ్యాన్లో ఎక్కించుకుపోయి రాత్రి వరకు స్టేషన్ లో పెట్టి భయభ్రాంతులకు గురిచేసి వదలడం ఇలా ప్రభుత్వం పోలీసుల ద్వారా చేయించడం దారుణం అన్నారు ఎన్ని నిర్బంధాలు పెట్టిన ఎన్ని ఆంక్షలు పెట్టిన నిరుద్యోగ దీక్ష ఆగదు ప్రజల పక్షాన ఉద్యమం ఆగదు టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అఘైత్యాలు దొరతనం దొరల గడీల పాలనను ప్రజలు గమనిస్తున్నారు. రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరిస్తున్నాం.

## అర్పపల్లికి ఆర్టీసీ బస్ సేవలు పునరుద్ధరణ

### బస్సును ప్రారంభించిన డిఎం వెంకట నర్సప్ప

**జగిత్యాల ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** ప్రజలందరూ ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించి సంస్థ అభివృద్ధికి పాటు పడాలని జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ బి. వెంకట నర్సప్ప కోరారు. జగిత్యాల జిల్లా కేంద్రం నుండి జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట మీదుగా సారంగాపూర్ మండలం అర్పపల్లి గ్రామాలకు




బస్సు సేవలను పునరుద్ధరిస్తున్నట్లు డిఎం బివి నర్సప్ప తెలిపారు. మంగళవారం అర్పపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో అర్పపల్లి బస్సును ప్రజా ప్రతినిధులు, ప్రజలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ వెంకట నర్సప్ప మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ అభివృద్ధిని వివరిస్తూ, ప్రజలందరూ ఆర్టీసీ బస్సు లోనే ప్రయాణించాలని సూచించారు. రాయితీ బస్సు పాసుల వల్ల ప్రయాణికులకు కలిగే లాభాలను డిఎం వివరించారు. ఈ కార్యక్రమంలో అర్పపల్లి, గుల్లపేట సర్పంచ్ లు శ్రీలత- ప్రభాకర్, తిరుపతి, ఉప సర్పంచ్ గూడ లింగారెడ్డి, అర్పపల్లి గ్రామ ప్రజలు, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ విజయ లక్ష్మి, టిఐ 2 సత్యనారాయణ, సిఆర్సి లు వినయ్ కుమార్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

**నేడు డయల్ యువర్ ఆర్టీసి డియం**

ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆర్టీసీ చెపడుతున్న చర్యల్లో భాగంగా బుధవారం ఉదయం 11గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ నర్సప్ప తెలిపారు. ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించే నిమిత్తం, వారి సమస్యలు పరిష్కారం చేయుటకు, ప్రయాణికుల నుండి సలహాలు సూచనలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రయాణికులు 9959225925 నంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యలు తెలియజేయాలన్నారు.

## భా.జ.పా. నియోజకవర్గ సమావేశం

**గొల్లపల్లి ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి నెల మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా ప్రజలతో సంభాషిస్తూ జనహృదయాలను గెలుచుకుంటున్నారని భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం అధ్యక్షతన జరిగిన ధర్మపురి నియోజకవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.... ఇంతకు ముందు జరిగిన మన్ కీ బాత్ కార్యక్రమాల్లో ప్రధానమంత్రి గారు దేశంలోని పలు సమస్యలు వాతావరణ విపత్తులు ఆరోగ్యం పారిశుద్ధ్యం లాంటి అనేక మౌలిక సమస్యలపై ప్రధాని మాట్లాడారని 2014 అక్టోబర్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రేడియో మరియు టెలివిజన్ ల ద్వారా మొదటి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రారంభించారని అది ఈనెల 30 తారీఖున 100వ ఎపిసోడ్ కు చేరుకుంటుందని ఇట్టి 100వ ఎపిసోడ్ లో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గాజుల మల్లేశం రాష్ట్ర దళిత మోర్చా కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్ బిజెపి జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, రాష్ట్ర స్వచ్ఛభారత్ కన్వీనర్ మంచే రాజేష్ రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు చింతకింది అనసూయ, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు కట్ట మహేష్, సంగేపు గంగారం, గంగుల కొమురెల్లి, బెజ్జారపు లవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అత్త, భర్త, ఆడబిడ్డల వేధింపులతో వివాహిత ఆత్మహత్య

- ప్రేమ వివాహం.... చివరికి విషాదం.....
- ఫోన్ లో చెల్లెలుతో తన బాధలు చెప్పి..
- కొద్దిసేపటికే బలవన్మరణం..
- 15 రోజుల వ్యవధిలో తండ్రి, కూతురు మృతి
- భర్త వివాహేతర సంబంధాలపై ప్రశ్నించడంతో భార్యకు వేధింపులు

**సికింద్రాబాద్ ఏప్రిల్ 25 ( ప్రజామంటలు):** జవహర్ నగర్ పీఎస్ పరిధిలో దమ్మాయిగూడలో ఓ వివాహిత అత్తింటివారి వేధింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల కథనం ప్రకారం..వివరాలు ఇవి. బన్సీలాల్ పేట డివిజన్ భోలక్ పూర్ కు చెందిన పోల మల్లేశ్, పెంటుబాయి ల కూతురు జ్యోతి (43) కి దమ్మాయిగూడ కు చెందిన దున్న శ్రీనుబాబు తో 2005 సంవత్సరంలో ప్రేమ వివాహం జరిగింది. వీరికి పాప విష్ణు మౌనిక (13), బాబు సాకేత్ (9) అనే ఇద్దరు పిల్లలున్నారు. మొదట్లో అన్యోన్యంగా సాగిన వీరి దాంపత్యంలో తర్వాత గొడవలు తలెత్తాయి. కరోనా పాండమిక్ నుంచి భర్తకు మరో మహిళతో అక్రమ సంబంధం ఉందని గ్రహించిన భార్య జ్యోతి భర్తను పలుమార్లు నిలదీయడంతో గొడవలు ప్రారంభమయ్యాయి. తరచుగా జ్యోతిని భర్త తీవ్రంగా కొడుతూ, చిత్రహింసలకు గురి చేసేవాడని జ్యోతి కుటుంబసభ్యులు పేర్కొన్నారు. అత్త,మామ, భర్తతో పాటు ఆడబిడ్డతో జ్యోతికి వేధింపులు సాధారణంగా మారడంతో భరించలేక గత ఏడాది గాంధీ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, పోలీసులు అత్తింటివారిని పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించేశారు. అయితే ఇటీవల మళ్ళీ జ్యోతిని టార్చర్ పెడుతుండటంతో ఆమె బాగా కలత చెందింది. గత 15 రోజుల క్రితం జ్యోతి తండ్రి మల్లేశ్ చనిపోగా, కనీసం చూడడానికి అల్లుడు శ్రీనుబాబు రాకపోగా, పిల్లలను కూడ పంపించలేదు. దాంతో కూతురు జ్యోతి ఒక్కతే తండ్రి అంత్యక్రియలకు హాజరై , 11 రోజుల తర్వాత అత్తింటికి వెళ్ళింది. మళ్ళీ భర్త, అత్త, ఆడబిడ్డ వేధిస్తుండటంతో సోమవారం సాయంత్రం జ్యోతి తన బాధలను చెల్లెలుకు వివరంగా ఫోన్ చేసి రోదిస్తూ చెప్పింది. ఆ తర్వాత రాత్రి బెడ్ రూమ్ లోకి వెళ్ళి ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల సమక్షంలో భర్త బెడ్ రూమ్ తలుపులు పగల కొట్టి చూడగా, ఫ్యాన్ కు జ్యోతి వేలాడుతూ విగత జీవిగా కనిపించింది. సమాచారం తెలుసుకొని తల్లి, బంధువులు దమ్మాయిగూడ కు వెళ్ళి జ్యోతి డెడ్ బాడీని చూసి కన్నీరు మున్నీరయ్యారు. అత్తింటి వేధింపులతోనే తమ కూతురు చనిపోయిందని తల్లి పెంటుబాయి దమ్మాయిగూడ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వగా, సెక్షన్ 306 కింద పోలీసులు కేసు నమోదు చేశారు. జ్యోతి డెడ్ బాడీకి గాంధీ ఆసుపత్రిలో పోస్టు మార్టం చేయగా, దమ్మాయిగూడ శ్మశానవాటికలో దహనసంస్కారాలు చేశారు.

**పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి:**

బన్సీలాల్ పేట కు చెందిన జ్యోతి అత్తింటి వేధింపులతో చనిపోగా, ఆమె ఆడబిడ్డ భర్త (కానిస్టేబుల్) సాయంతో కేసును నీరు గార్చే





ప్రయత్నం చేస్తున్నారని బంధువులు మాజీ మంత్రి, బీజేపీ నాయకుడు మర్రి శశిధర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. ఆయన వెంటనే పోలీస్ కమిషనర్ తో మాట్లాడారు. వివాహిత జ్యోతి ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించి, ఆమె పిల్లలకు న్యాయం చేయాలని శశిధర్ రెడ్డి చెప్పగా, స్పందించిన సీపీ కేసును నిష్పాక్షిపాతంగా ధర్యాప్తు చేయాలని జవహార్ నగర్ పోలీసులను ఆదేశించారు. స్థానిక బీజేపీ నాయకులు గుంటి సత్యనారాయణ తో పాటు స్థానికులు జ్యోతి మృతి పట్ల సంతాపం తెలుపుతూ, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తామే గత ఏడాది గాంధీనగర్ ఠాణాలో పోలీసులతో కౌన్సిలింగ్ ఇప్పించి, రాజీ కుదిర్చామని, కాని ఇంతలోనే ఇలా జరగడం దారుణమని వాపోయారు.

## వైభవంగా శంకర జయంతి వేడుకలు

**ధర్మపురి ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** ధర్మపురిలో ఆది శంకర భగవత్పాదులు జయంతి ఉత్సవ వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. శ్రీశారదామాత, శంకరాచార్య మందిరంలో ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. దేవస్థానం ఆస్థాన వేదపండితులు బొజ్జ రమేశ్ శర్మ, ముత్యాల శర్మ, బొజ్జ రాజగోపాలశర్మ, అర్చకులు దేవళ్ళ విశ్వనాథ శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మలచే ఉదయం కలశ, గణపతి పూజ, చతుష్షష్టి పూజ, సహస్ర నామార్చన, పంచోపనిషత్ యుక్త మహన్యాస పూర్వక రుద్రాభిషేక, చతుర్వేద పారాయణాలు, శంకర విజయ పారాయణాది ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ప్రత్యేక అర్చనలు, పూజలనొనరించారు. దేవస్థానం ఈఓ శ్రీనివాస్ దర్శకత్వంలో, అభివృద్ధి కమిటీ చైర్మెన్ రామయ్య, సభ్యులు, దేవస్థానం సూప రింటెండెంట్ కిరణ్ పర్యవేక్షణలో సిబ్బంది కార్యక్రమాలను పర్యవేక్షించారు.

**ఘనంగా రామానుజా చార్య జయంతి**

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ప్రధానాలయమైన శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో రామానుజా చార్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈఓ శ్రీనివాస్ దర్శకత్వంలో, రామయ్య నేతృత్వంలోని పునరుద్దరణ కమిటీ సభ్యుల భాగస్వామ్యంతో, ఆస్థాన వేద పండితులు బొజ్జ రమేశ్ శర్మ, సంపత్ కుమార్, రాజగోపాల్ శర్మ, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసా చార్య, సముద్రాల వంశీ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ధర్మపురిలో నగర సంకీర్తనం:**

మసకబారి పోతున్న హైందవ ధర్మాన్ని పునరుజ్జీవింప చేసి, వేదాలలో, ఉపని షత్తులలో, భగవద్గీతలో ఉన్నవాటి ఉటంకించి, అద్వైత మతాన్ని స్థాపించిన ఆది శంకరుల జీవితం అందరికీ ఆదర్శ మని ప్రముఖ పౌరాణికులు, గాయకులు కవి పండితులు కొరిడె విశ్వనాథ శర్మ ఉద్ఘాటించారు. మంగళవారం ధర్మపురి క్షేత్రంలో బ్రాహ్మణ నిత్యాన్న సత్రం ఆధ్వర్యంలో శంకర భగవత్పాదులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వనాథ శర్మ ప్రవచిస్తూ, భారతావనిలో నాలువైపులా తూర్పున జగన్నాథంలో గోవర్ధన మతం, పడమట ద్వారకలో శారదామఠం, ఉత్తరాన కేదారంలో జ్యోతిర్మఠం,



దక్షిణాన శృంగేరీలో శృంగగిరి మఠం నాలుగు మఠాలను స్థాపించారని వివరించారు. 30ఏళ్ళలోనే డెబ్బైరెండు మతాల వారిని జయించారని, శతాధిక గ్రంథా లను రాసారని, బ్రహ్మచర్యం నుండే సన్యాసాశ్రమం స్వీకరించి, సన్యాసిగానే తల్లికి అంత్య క్రియలు చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా శంకర జయంతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొరిడే విశ్వనాథ శర్మ, సంగన భట్ల మోహన్ రావు, దినేశ్ శర్మ, రామ కిష్టయ్య, పెండ్యాల శంకర శర్మ, చంద్ర శేఖర శర్మ, రాజేశ్ శర్మ, బొజ్జా దత్తాత్రి, కిష్టయ్య శర్మ, తాడూరి బలరాం శర్మ, ఇందారపు లక్ష్మీ కాంత శర్మ, కషోజ్జల సుధాకర్ శర్మ, రొట్టె పార్థ సారథి శర్మ, ప్రహ్లాద్ శర్మ, పెద్దం భట్ల సుభాస్ చంద్ర, ప్రకాశ్ శర్మ, నరేందర్ శర్మ, వొజ్జల గోపాల కృష్ణమూర్తి, లింగన్న శర్మ, గొల్లపెల్లి గుండయ్య, అలువాల కృష్ణ శర్మ, కాసర్ల రమణ శర్మ, ఐ. రాంకిషన్, పాత బాల చంద్ర శర్మ, శ్రీనివాస్, ఇందారపు రాములు తదితర విప్రవరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ ప్రభుత్వ పాలన దేశానికి మార్గదర్శకం

### రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి ఈశ్వర్

(రామ కిష్టయ్య సంగన భట్ల)

**ధర్మపురి ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** దేశంలో ఏ రాష్ట్రంలో చేపట్టని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రం దేశానికి మార్గ దర్శకంగా నిలుస్తున్నారని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంగళ వారం ధర్మపురి క్షేత్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన నియోజక వర్గ స్థాయి ముఖ్య నేతల సన్నాహక కార్యక్రమంలో మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్ సేవలు రాష్ట్రానికే కాదు దేశానికి అవసరమని, కేసీఆర్ నాయకత్వాన్ని దేశ వ్యాప్తంగా కోరుకుంటున్నారన్నారు. 40 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో, 8 ఏళ్ల బిజెపి పాలనలో ప్రజలకు ఏం మేలు చేయలేదని.. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించే ముఖ్యమంత్రి కేసీఆర్ కు అండగా నిలుస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టారని మంత్రి





కొప్పుల ఈశ్వర్ చెప్పారు. తెలంగాణ రాష్ట్ర రూపు రేఖలు మార్చారని చెప్పారు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కొత్త కొత్త పథకాలు అమలు చేస్తున్నారన్నారు. సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించారని చెప్పుకోచ్చారు. దేశంలో నే ఎక్కడ లేని విధంగా రైతు బంధు, రైతు బీమా తీసుకు వచ్చారని..దళితుల అభ్యున్నతికి దళిత బంధు ప్రవేశ పెట్టారని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అవహేళన చేసిన వారే ఇప్పుడు నోరు వెళ్ళబేడుతున్నారని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గం బీఆర్ఎస్ ప్లినరీ సమావేశంలో రాష్ట్ర ఎస్సి అభివృద్ధి, మైనారిటి సంక్షేమ శాఖా మంత్రి సమక్షంలో వ్యవసాయం, విద్య ఉపాధి - వైద్యం, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, బీజేపీ వైఫల్యాలు, హైదరాబాద్ నడి బొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, పార్లమెంట్ నూతన భవనానికి అంబేద్కర్ పేరు పెట్టడం, నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమ రంగం అంశాలపై పార్టీ ప్రతి నిధులు చర్చించి తీర్మాణాలు ఆమోదించారు. అంతకు ముందు మంత్రి ఈశ్వర్ ధర్మపురి పట్టణంలోని నంది చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమర వీరులకు నివాళులు అర్పించారు. బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించారు.బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో నంది విగ్రహ కూడలి నుండి ఎస్ హెచ్ గార్డెన్ వరకు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ప్రతినిధులు సభలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ, రాష్ట్ర పరిశీలకులుగా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటీ దామోదర్ గుప్తా పాల్గొన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ సంగి సత్తమ్మ, జెడ్ పీ టిసి సభ్యులు రాజేందర్, రాజేందర్ రావు, జలంధర్, సుధారాణి, ఎంపీపీలు చిట్టి బాబు, రాజమణి, శోభ కరుణ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్ కుమార్, రైతు కమిటీ అధ్యక్షుడు భీమయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ రామయ్య, నాయకులు బుచ్చిరెడ్డి, మోహన్ రెడ్డి, రాంచందర్ గౌడ్, వెంకట మాధవ రావు, హన్మాండ్లు, రాజేశ్, శ్యామ్, నియోజకవర్గంలోని ఆరు మండలాల గ్రామాల నుండి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వడగళ్ళ వాన బాధిత రైతులకు ఎకరాకు రూ. 50 వేలు చెల్లించి ఆదుకోవాలి

- జే.సి. కి వినతి పత్రం అందజేసిన బీసీ నేతలు

**జగిత్యాల ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** గత వారం రోజులుగా రాష్ట్రంలో ఈదురు గాలులతో కూడిన వడగళ్ళ వర్షంతో రాష్ట్రంలో తీవ్రంగా పంటనష్టం జరిగింది. అనేక జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా కురిసిన అకాల వర్షాలకు పంటలు మొత్తం నీటమునిగిపోయి, చేతికొచ్చిన పంట మొత్తం నీటిలో తడిచిపోయి ఆరుగాలం శ్రమించి పండించిన పంట మొత్తం నీటి పాలైంది. ఈ వర్షాలతో నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. తీవ్రంగా పంట నష్టపోయిన రైతులకు క్షేత్రస్థాయిలో సర్వేలు చేపట్టి నష్టపరిహారంగా ఎకరానికి రూ 50 వేలు చెల్లించాలని బి.సి. సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది. నామమాత్రంగా విచారణ జరిపి చేతులు దులుపుకుంటే సరికాదని జిల్లా, మండల, గ్రామస్థాయిలో సంబంధిత అధికారులు పంట నష్టం అంచనా వేసి పరిహారం నిర్ణయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. 33 శాతం కంటే ఎక్కువగా నష్టపోయిన రైతులకు మాత్రమే నష్టపరిహారం చెల్లిస్తామని ప్రభుత్వం చెబుతుంది. భారీ వృక్షాలు, విద్యుత్ స్థంభాలు, రేకుల షెడ్లు, గోడలు కూలిపోయి చాలామంది నిరాశ్రయులై, రాష్ట్రంలో లక్షలాది ఎకరాలలో పంటనష్టం జరిగితే, కేవలం 33 శాతం కంటే ఎక్కువ పంట నష్టం జరిగితేనే పరిహారం ఇస్తామంటే సబబు కాదని, ఎంతో కష్టపడి పండించిన పంటలు చేతికొచ్చే సమయానికి కళ్ళముందే పంట నీటిపాలై



కొట్టుకుపోతుంటే 33 శాతం మాత్రమే నష్టపరిహారం చెల్లిస్తానంటే ఎంతవరకు న్యాయం అని ప్రశ్నించారు. జిల్లాలో మామిడి, వరి, మొక్కజొన్న, నువ్వుల పంటలు వేలాది ఎకరాల్లో పంటనష్టం జరిగిందని, కానీ పరిహారం విషయంలో తాత్సారం చేయకుండా వెంటనే చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా రైతులను ఏకం చేసి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున జిల్లా కేంద్రంలో ధర్నాలు, రాస్తారోకోలు, నిరాహార దీక్షలతో నిరసన కార్యక్రమాలు చేపడుతామని బి.సి సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

**పంట నష్టం జరిగిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి వెంటనే ఆదుకోవాలి.**

లితెలంగాణలో వెంటనే ఫసల్ భీమా యోజన అమలుచేసి వరి, నువ్వులు, మొక్కజొన్న, మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. వారి పంట పూర్తిగా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 50 వేలు నష్టపరిహారం అందజేయాలి. ఈ కార్యక్రమంలో బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చింతల గంగాధర్, బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, బి.సి. సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్ తో పాటు పలువురు బి.సి నాయకులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com